జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విషయాకర్త ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

సోమవారం 7 అక్టోబర్ 2024 | సంపుటి : 17 | సంచిక : 104 | వెల : రూ.5/- | పేజీలు : 12 | RNI NO: TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : కాల దండ యోగము , ఫలితము: అపశకునములు , ప్రమాద సూచనలు.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

మూసీ ప్రక్షాళన చేసి తీరతాం

- తరాల తరబడి పేదలు మురికిలోనే జీవించాలా?
- వారి జీవన విధానంలో మార్పు రావద్దా?
- ఇళ్లు కోల్పోయేవారి బాధలు నాకు తెలియవా?
- హరీశ్, కేటీఆర్, ఈటలను వారం రోజులు
- పేదల మధ్య ఉంచితే సమస్యలు అర్థమవుతాయి
- రూ.లక్ష కోట్ల కాళేశ్వరం ఏమైందో చూశాం
- నోటిఫికేషన్లు ఇచ్చి నియామకాల్ని విస్మరించారు
- పది నెలల్లో 60 వేల నియామకాలు చేశాం



ప్రజాజ్యోతి హైదరాబాద్

మూసీలో మురికిని తొలగించేందుకే ప్రక్షాళన కార్యక్రమం చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరు అడ్డొచ్చినా ఇది ఆగదని స్పష్టం చేశారు. దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నవారు.. ఏళ్ల తరబడి మూసీ మురికి కూపంలో జీవిస్తున్న వారి గురించి ఆలోచించాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో దుర్భర జీవితం గడుపుతున్న పేదల బాధలు అర్థం చేసుకోరా? తరాలన్నీ మూసీ మురికిలోనే జీవించాలా? వారి జీవన విధానంలో మార్పు రావద్దా? అని ప్రశ్నించారు. తాను జడ్పీటీసీ నుంచి ఇక్కడిదాకా వచ్చానని, - మిగతా3లో

త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తాం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- రైతులు ఇబ్బందులు పడకుండా ఈ చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండబోతుంది
- అధికారుల నుంచి సూచనలు, సలాహాలు ఆహ్వానిస్తాం
- రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి
- ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరుతున్నారు.

భూమికి మరో ముప్పు

- దూసుకువస్తున్న మరో భారీ సౌర తుఫాను!
- ఇది కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం
- ఈ సౌర తుఫాను భారత్‌పై ఎక్కువగా ప్రమాదం ఉండదు
- ఇది ఉపగ్రహాలతో పాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్
- ఈ సౌర తుఫానును పరిశీలిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు

వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా.. ముఖ్యమంత్రికి సోయి లేదు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం
- కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు

ప్రజాజ్యోతి హైదరాబాద్

రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణమని విమర్శించారు. పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నరు, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారని దుయ్యబట్టారు. రైతుకు రక్షణ వలయంగా ఉన్న - మిగతా3లో

కాంగ్రెస్ మోసాలపై చర్చించండి

- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా..
- మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదు
- రుణమాఫీ పూర్తి చేయలేదు.. రైతు బంధును నిలిపివేశారు
- యువతకు హరీశ్‌రావు పిలుపు..

ప్రజాజ్యోతి హైదరాబాద్

గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు - మిగతా3లో

- బీజేపీపై కేజ్రీవాల్ విమర్శలు
- వచ్చే ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్ అవుతారు
- ఢిల్లీలో చేసిన ఏ ఒక్క పనైనా 22 రాష్ట్రాల్లో ఒక్క ఏడాదిలో చేయాలి
- ఢిల్లీ ప్రజల ప్రేమ, మద్దతు, నమ్మకమే నా నిజాయితీకి నిదర్శనం
- అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు ఉన్నాయి
- అక్కడ చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలి

అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు



- ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేస్తాం
- తెలంగాణలో రూ.5 వేల కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లు
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌ల నమూనా విడుదల
- కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మంత్రులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు నెలకొల్పుతున్నామన్న భట్టి
- గత ప్రభుత్వం పేద విద్యార్థులను పట్టించుకోలేదన్న కోమటిరెడ్డి

ప్రజాజ్యోతి హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ నవీకరణకు కీలక చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ లు నెలకొల్పాలని నిశ్చయించింది. ఒక్కో స్కూల్ కాంప్లెక్స్ కు 20 నుంచి 25 ఎకరాల స్థలం కేటాయించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పాఠశాలల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కాన్సెప్ట్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో రెసిడెన్షియల్ స్కూల్స్ డిజైన్లను ఇవాళ(ఆదివారం) విడుదల చేశారు. సచివాలయంలో భట్టి - మిగతా3లో

పంచాయతీలకు నిధుల కటకట!

- రోజువారీ పనులకు కూడా డబ్బుల్లేవు
- పడకేసిన పారిశుద్ధ్యం.. జ్వరాల విజృంభణ
- దాదాపు 4 వేల కోట్లు విడుదలచేయని సర్కార్
- అప్పులు చేయాల్సిన దుస్థితిలో కార్యదర్శులు

ప్రజాజ్యోతి హైదరాబాద్

గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని నెలలుగా నిధులు విడుదల చేయకపోవడంతో పల్లెలను నిధుల కొరత వేధిస్తున్నది. ఆదాయ వనరులు అంతగా లేని పంచాయతీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొన్నది. దీంతో పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి అత్యవసర ఖర్చులకు సర్దుబాటు చేయాల్సి వస్తున్నది. అభివృద్ధి పనుల మాట దేవుడెరుగు.. కనీసం వేతనాలు, కరెంటు బిల్లులు, ఈఎంఐలకైనా నిధులు ఇవ్వండి మహాప్రభో అని వేడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని - మిగతా3లో

సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలు

- ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- గోవా టూర్‌కు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి మరో కొత్త రైలు
- కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది.

ప్రజాజ్యోతి హైదరాబాద్

హైదరాబాద్ మహానగరం నుంచి తరచూ గోవా టూర్‌కు వెళ్లే పర్యాటకుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే మరో కొత్త రైలును అందుబాటులోకి తెచ్చింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 9న, వాస్కోడగామా నుంచి ఈ నెల 10న ప్రారంభమవుతాయి. - మిగతా3లో

పంచాయతీలకు నిధుల కటకట!

-మొదటిపేజీ తరువాయి

పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నిధులు లేక గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. చెత్త సేకరించే ట్రాక్టర్లకు కనీసం డీజిల్ కూడా పోసే పరిస్థితి లేకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతున్నది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రతి ఇంట్లో ఒకరిద్దరు దవాఖాన పాలవుతున్నారు. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం, పచ్చదనం, బతుకమ్మ, దసరా పండగ సంబరాలకు నిధుల లేమి సమస్యగా మారిందని పంచాయతీ కార్యదర్శులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

నాడు ఎట్లుండె.. నేడు ఏమైంది?

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అత్యంత ప్రాధాన్యమిచ్చింది. కేంద్రం నుంచి వచ్చే నిధులకు అంతే మొత్తంలో జమ చేసి నెలకు రూ.250 కోట్లకుపైగా గ్రామ పంచాయతీలకు విడుదల చేసేవారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు సాఫీగా జరిగేవి. గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రతతో చూడముచ్చటగా ఉండేవి. ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. నిధుల విడుదల ఆగిపోవడంతో అన్ని పనులు బంద్ అయ్యాయి. గత పది నెలల్లో పంచాయతీలకు దాదాపు రూ.2,500 కోట్లు, ఉపాధి హామీ పథకం కింద దాదాపు మరో రూ.1,300 కోట్ల నిధులు విడుదల కావాల్సి ఉన్నదని మాజీ సర్పంచ్‌లు చెప్తున్నారు. తాము అనేకసార్లు ప్రభుత్వాన్ని, గవర్నర్‌ను, ప్రతిపక్షాలను కలిసినా ఫలితం లేదని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులే చిన్నచిన్న పనులకు కూడా నిధులు లేకపోవడంతో వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి పెడుతున్నారు. ప్రభుత్వం నిధుల విడుదలలో జాప్యం చేస్తుంటే వాటిని ఎలా తీర్చాలోనని మథనపడుతున్నారు.

గాడి తప్పిన పాలన

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఫిబ్రవరి 2న ప్రత్యేకాధికారులను నియమించింది. నిధుల లేమి, సిబ్బంది జీతాల చెల్లింపుల్లో జాప్యం కారణంగా పంచాయతీ పాలన గాడితప్పుతున్నది. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనుల కోసం బ్లీచింగ్ పౌడర్, చెత్త సేకరణ, మురుగు కాలువల్లో పూడికతీత, విద్యుత్తు దీపాల ఏర్పాటు, తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు, ట్రాక్టర్లకు డీజిల్ కొరత తదితర సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. ప్రత్యేకాధి కారులు సైతం చేసేదేమీ లేక పంచాయతీలను పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

మూసీ ప్రక్షాళన చేసి తీరతాం

-మొదటిపేజీ తరువాయి

పేదల మధ్యనే ఉంటూ.. వారి ఇబ్బందులు తెలుసుకోలేనా? అని అన్నారు. ఇల్లు కోల్పోయిన నిరుపేద కుటుంబాల బాధలు తనకు అర్థమవుతాయన్నారు. ఆదివారం.. రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు, సివిల్, ఈఎన్‌సీ, మిషన్ భగీరథ, ప్రజారోగ్య, మునిసిపల్, గిరిజన సంక్షేమ, ఆర్‌అండ్‌బీ విభాగాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, లైబ్రేరియన్ పోస్టులకు ఎంపికైన 1,635 మందికి ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "గంగా, యమున, సరస్వతి, కావేరి వంటి నదుల పేర్లను మన ఆడబిడ్డలకు పెట్టుకుంటున్నాం. మూసీ నది కంపు కొడుతూ, విషం చిమ్ముతుంది కాబట్టే ఆపేరు ఎవరూ పెట్టుకోవడంలేదు. ఆ మూసీ మురికిని నేను ప్రక్షాళన చేయాలనుకుంటున్నా. ఇందులో యువ ఇంజనీర్లు భాగస్వామ్యమై ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలి. గతంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు నిర్వాసితులు కాలేదా? మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను కొట్టించారు కదా? మూసీ పరివాహక ప్రాంతాల్లో పదివేల కుటుంబాలున్నాయి. నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహా ఇవ్వండి. నష్ట పరిహారం ఎలా ఇద్దామో చెప్పండి. ఇప్పటికే గుడిసెల్లో ఉన్నవారిని డబుల్ బెడ్రూమ్ ఇళ్లల్లోకి తరలిస్తూ.. దారి ఖర్చులకు కూడా రూ.25 వేలు ఇస్తున్నాం. బఫర్ జోన్‌లో ఉన్నవారిని ఎలా ఆదుకోవాలన్న దానిపై ఆలోచిస్తున్నాం.

10 వేల కోట్లు ఖర్చు చేయగలిగితే..

నువ్వు(కేసీఆర్) రూ.7 లక్షల కోట్లు అప్పు చేసినవ్. రూ.5 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్లు మూసీలో ఉన్న పేదలకు ఖర్చు చేయగలిగితే.. వాళ్లకు ప్రభుత్వ స్థలాల్లో కాలనీ, అపార్టుమెంట్లు, మంచి ఇళ్లు కట్టించి, హాస్పిటల్, పాఠశాలలు, కాలేజీలు కట్టించవచ్చు. మీకు రూ.2 వేల కోట్ల విలువ చేసే వెయ్యికరాల ఫామ్‌హౌస్ ఉంది. మీ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు ఉన్నాయి. పార్టీ పెట్టినపుడు 15 రూపాయల్లేవు.. ఇప్పుడు ఇన్ని కోట్లు మీ ఖాతాలకు రావడానికి పేదోళ్ల త్యాగం కారణం కాదా? ఈ ప్రభుత్వం మనందరిది. ఉద్యోగాలు సాధించిన వారంతా బాధ్యతతో పనిచేయండి. మనం చేసే నిర్మాణం పూర్తయితే వాళ్లు చేసిన దోపిడీ అంతా ప్రజలకు తెలుస్తుందని.. ముందుకు సాగనియ్యకుండా ప్రయత్నం చేస్తున్నారు. బుల్డోజర్ నా మీదుగా పోవాలంటే.. నా మీదుగా పోవాలంటూ హరీశ్‌రావు, కేటీఆర్.. ఇలా అందరూ పోటీ పడుతున్నారు. మీకోసం ఎన్ని బుల్డోజర్లు కొనాలె? పైసలు యాడున్నయి? మూసీ అంచున ఉండే దోస్తులకు ఒకటే సూచన. హరీశ్, కేటీఆర్, రాజేందర్ ఎవరైనా వస్తే పట్టుకొని ఒక వారం రోజులు పేదోళ్ల మధ్యన ఉంచండి. వాళ్ల కష్టాలు తెలుస్తయి. వాళ్లకు ఏం మేలు చేయాలో అప్పుడు అర్థమవుతుంది. ఏం చేసినా తప్పుబట్టాలని, కాళ్ల మధ్య కట్టె పెట్టాలని కొంతమంది బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. మనం పైసలు పెట్టి పని చేస్తే.. తెలంగాణ బాగుపడితే.. గతంలో వాళ్లు చేసిన దోపిడీ ప్రజలకు అర్థమవుతుందని అన్నింటినీ అడ్డుకుంటున్నారు.

వందేళ్ల అనుభవం..!

వందేళ్ల అనుభవం ఓవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గమైన అనుభవం మరోవైపు ఉంది. కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు ఎంతో వ్యత్యాసం ఉంది. గత ప్రభుత్వం 2017లో నోటిఫికేషన్ ఇచ్చి ప్రిన్సిపాళ్లను, పీఈటీలను ఎందుకు నియమించలేదు? 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన వినోద్‌కుమార్‌కు, కవితకు ఆరు నెలలు తిరగకుండానే పదవులు కట్టబెట్టారు. వారి కుటుంబానికి ఒక నీతి, మన కుటుంబాలకు మరో నీతి ప్రదర్శించారు. ఇదే ఆ కుటుంబం రీతి. వివిధ శాఖల్లో కొన్ని ఉద్యోగాలకు 2017లో నోటిఫికేషన్ ఇస్తే.. మరికొన్ని రెండేళ్ల కిందట నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ, ఉద్యోగ నియామకాల గురించి మాత్రం పట్టించుకోలేదు. వివిధ న్యాయస్థానాల్లో కేసులుంటే వాటికి పరిష్కారం చూపించలేకపోయారు. కొందరు ఎనిమిదేళ్లు, మరికొందరు రెండేళ్లుగా నిరీక్షించి గత ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారు. నేనిచ్చిన పిలుపుతో మీరంతా కాంగ్రెసకు అండగా నిలబడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగులు.. కాంగ్రెస్ కార్యకర్తల కన్నా ఎక్కువగా శ్రమించడం వల్లే 65 మంది ఎమ్మెల్యేలతో అధికారం చేపట్టాం. ఇచ్చిన మాట ప్రకారం.. పదేళ్లలో చేపట్టని నియామకాలకు పరిష్కారం చూపి పది నెలల్లో 60 వేల ఉద్యోగ నియామకాలు పూర్తిచేశాం. యువ ఇంజనీర్ల పర్యవేక్షణంలో 360 కి.మీ రీజనల్ రింగ్‌రోడ్డు, రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం, మూసీ రివర్ డెవల్‌పమెంట్ ఫ్రంట్ ద్వారా పలు నిర్మాణాలు చేపట్టనున్నాం.

ముఖం చెల్లక ఆయనెక్కడున్నారో..?

ప్రతి ఒక్కరూ ముసుగు తొడుక్కుంటారు. ఆయనకు (కేసీఆర్‌ను ఉద్దేశించి) తెలంగాణ అనే ముసుగు.. రక్షణ కవచంలా కొంతకాలం ఉంది. ఉద్యమం కోసం మీరంతా చేతులెత్తి దండం పెట్టారు. అది వారి గొప్పతనం కాదు.. తెలంగాణ ఉద్యమం గొప్పతనం.. విద్యార్థులు, నిరుద్యోగుల త్యాగం. ఇవాళ ముసుగు తొలగిపోయింది కాబట్టి ముఖం చెల్లక ఆయన ఎక్కడున్నారో! భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వరకు మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సమయంలో కట్టిన ప్రాజెక్టులు ఎన్ని వర్షాలు పడినా, వరదలు, తుఫాన్లు, ఉప్పెనలు వచ్చినా.. చెక్కుచెదరలేదు. కాళేశ్వరం కడితే ఏం జరిగిందో చూశారు. కాళేశ్వరం కట్టిన వాళ్లను ఆదర్శంగా తీసుకుంటరా? గతంలో నిర్మించిన ప్రాజెక్టుల ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకుంటరా? రూ.38 వేల కోట్ల అంచనాలున్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు.. పేరు మారి రూ.లక్షన్నర కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అయింది. దానికి రూ.లక్ష కోట్లు చెల్లించారు. మూడో టీఎంసీకి ఇంకా పనులు పూర్తికాలేదు. ఇక మల్లన్నసాగర్‌లో రిజర్వాయర్ నిర్మించిన చోట భూమిలో వర్టికల్ చీలిక ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణులు చెబుతున్నారు. 50 టీఎంసీల నీళ్లు నింపినరోజు అది కుంగిపోయి భూకంపం వచ్చి ఊర్లకు ఊర్లు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం 15 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు నింపలేదు.

రాజేందరన్నా వాళ్లకు బానిసత్వం చూపించకు!

అంగి మారినా ఈటల రాజేందర్‌కు ఆ వాసన మాత్రం మారినట్లు కనబడటంలేదు. మంచి పనుల్లో ఆయన కలిసి వస్తారనుకున్నాం. మూసీపై ముందురోజు హరీశ్, కేటీఆర్ మాట్లాడితే.. మరుసటిరోజు రాజేందర్ జిరాక్సు తెచ్చి మాట్లాడారు. కనీసం భాష అయినా మార్చుకో రాజేందరన్నా! ఇంకా వాళ్లకు బానిసత్వం చూపించాల్సిన అవసరంలేదు. వాళ్లు నిన్ను మెడలు పట్టి గెంటేసినప్పుడు తెలంగాణ సమాజం నీ పక్కన నిల్చున్నది. ఆ దొంగల పక్కన నిల్చోకు. తెలంగాణ ప్రజల పక్కన ఉండు. నేను ఢిల్లీకి వెళ్తున్నా. రేపు మోదీ దగ్గరకు వెళ్దాం.. సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటంబాలను ఆయన బయటకు పంపారు. రూ.25 వేల కోట్లు మూసీ రివర్ డెవల్‌పమెంట్ ఫ్రంట్ కోసం మోదీని అడుగుదాం. ఎందుకియ్యరు? మనం పన్ను కడతలేమా? సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, అన్నీ మీరే గెలిస్తిరి. మీకు బాధ్యతలేదా?" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ విద్యార్థులను సిద్ధం చేయబోతున్నామని తెలిపారు.

ఓ కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల నమూనా విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రూ.5 వేల కోట్లతో ఈ స్కూల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ ఏడాది నుంచే అన్ని నియోజకవర్గాల్లో స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నామని భట్టి విక్రమార్క వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు రాష్ట్ర ప్రజలకు దసరా కానుక అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులను పట్టించుకోలేదని

విమర్శించారు. చదువుకుంటే బాగుపడతారనేది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇంటర్నేషనల్ స్టాండప్స్‌తో 20-25 ఎకరాల్లో రెసిడెన్షియల్ స్కిల్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక్కో పాఠశాలకు రూ. 25 నుంచి 26 కోట్ల ఖర్చు అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలు ఉన్నాయని చెప్పారు. ఒకటోతరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర బోధన చేస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా రెసిడెన్షియల్ స్కూళ్లపై కసరత్తు చేశామన్నారు. ప్రస్తుత రెసిడెన్షియల్ స్కూలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. 662 స్కూళ్లకు పక్కా భవనాలు లేవని అన్ని అద్దె భవనాలేనని చెప్పారు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలు రెసిడెన్షియల్ స్కూళ్లకు ఖర్చు చేస్తామని అన్నారు. కులమత, లింగ భేదం లేకుండా రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఉంటాయని స్పష్టం చేశారు. పేద పిల్లలు తాము ఏదో మిస్సవుతున్నామని అనుకోకూడదని అన్నారు. అవసరమైతే ప్రతీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్మాల్ థియేటర్ కడుతామని అన్నారు.

ఈనెల 11న సాధ్యమైనన్ని పాఠశాలలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఇప్పటికే 24 నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక పూర్తయిందని అన్నారు. వీలైనంత త్వరగా ప్రతీ నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. 7 నెలల్లో రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నామని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాల నియామకం సొసైటీ ద్వారా జరుగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

పోలీస్ శాఖలో ప్రక్షాళన...

హైదరాబాద్ : తెలంగాణలో పోలీస్ ప్రక్షాళన షురూ అయ్యింది. అక్రమ దందాకు వత్తాసు పలుకుతున్న పోలీసు అధికారులపై వేటు పడింది. మల్టీజోన్-2 లోని తొమ్మిది జిల్లాలలో అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయడంలో విఫలమైన ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలను విఆర్ లో పెడుతూ మల్టీజోన్-2 ఐజీపీ వి. సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే సదరు అధికారులను బదిలీ చేయడం జరిగింది.ప్రస్తుతం వేటు పడినవాళ్ళలో సంగారెడ్డి రూరల్, తాండూర్ రూరల్, తాండూరు టౌన్ సీఐలతోపాటు వీపనగండ్ల, బిజినేపల్లి, తెలకపల్లి, వంగూరు, ఉప్పునూతల, సంగారెడ్డి రూరల్, పెద్దేముల్, యాలాల్, తుంగతుర్తి, ఆత్మకూర్(ఆ), పెన్ పహాడ్, వాడపల్లి, హాలియా, ఎస్ఐలను విఆర్ లో పెట్టారు. వీరిలో కొందరికి ఇసుక అక్రమ రవాణాలో ప్రత్యక్షంగా, పరోక్ష సహకారం ఉండటంతో వారిపై డిపార్ట్‌మెంట్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐజీ సత్యనారాయణ పేర్కొన్నారు. త్వరలో వీరిని లూప్ లైన్‌కు ట్రాన్స్‌ఫర చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర నిఘా అధికారుల నివేదికలు, ఇతర ఎంక్వయిరీల ఆధారంగా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు.ప్రధానంగా ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. అదేవిధంగా వాగుల్లో, నిషేధిత నది ప్రాంతాలలో ఎక్కడబడితే అక్కడ విచక్షణ రహితంగా ఇసుకను తవ్వకాలు జరుగుతున్నాయి.

సికింద్రాబాద్ నుంచి గోవాకు కొత్త రైలు..

-మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్-వాస్కోడగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో.. వాస్కోడగామా-సికింద్రాబాద్ (17040) రైలు ప్రతి గురు, శనివారాల్లో బయల్దేరుతాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసు (17603) అందుబాటులో ఉంది. అది, మంగళ, బుధ, శుక్ర వారాల్లో ఇది నడుస్తోంది. ప్రయాణికుల నుంచి తీవ్ర డిమాండ్ ఉండటంతో ఈ రైలు ఎప్పుడూ కిటకిటలాడుతుంది. హైదరాబాద్ నుంచి వాస్కోడగామాకు మరో రైలు (17021) ఉంది. కానీ ఈ రైలు వారంలో ఒక రోజు మాత్రమే నడుస్తుంది. ఈ రైలులో టికెట్లు దొరకడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో కొత్త రైలు పర్యాటకుల ప్రయాణ అవకాశాల్ని పెంచనుంది. అదనంగా సీట్లు అందుబాటులోకి రానున్నాయి.

కాంగ్రెస్ మోసాలపై చర్చించండి..

-మొదటిపేజీ తరువాయి

చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారని.. పది నెలలు గడిచినా అతీగతి లేదన్నారు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని విమర్శించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు.

వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా.. ముఖ్యమంత్రికి సోయి లేదు

-మొదటిపేజీ తరువాయి

పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం చోటుచేసుకున్నది చెప్పారు. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ముఖ్యమంత్రికి చలనం లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైరయ్యారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదని హెచ్చరించారు. అన్నదాతలు ఆత్మస్థయిర్యం కోల్పోవద్దని కోరారు. ముంచే రోజులు తొందర్లోనే పోతాయని, మంచి రోజులు మళ్లీ వస్తాయంటూ ట్వీట్ చేశారు. "పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారు. కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం. ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం. ఇంకోవైపు రైతుభరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా చలనం లేదు. ముఖ్యమంత్రికి సోయి లేదు.. ప్రభుత్వానికి బాధ్యత లేదు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన.. సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదు. అన్నదాతలారా ఆత్మస్థయిర్యం కోల్పోకండి. ముంచే రోజులు పోతాయ్.. మళ్లీ మంచిరోజులొస్తాయ్."

త్వరలోనే నూతన రెవెన్యూ చట్టం తీసుకొస్తాం

హైదరాఆద్ : రాబోయే కొద్ది రోజుల్లో ఆర్‌వోఆర్ 2024 చట్టం తీసుకురాబోతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని డిప్యూటీ కలెక్టర్లు, 257 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు, 970 తహసీల్దార్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఇబ్బందులు పడకుండా ఈ చట్టం దేశంలోనే ఆదర్శంగా ఉండబోతుందన్నారు. అధికారుల నుంచి సూచనలు, సలాహాలు ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10,900 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ విలేజ్‌కు రెవెన్యూ అధికారిని నియమించాలని అధికారులు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రితో సమావేశమై ఇంకా అనేక అంశాలు చర్చిస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో 2024 %=నా=% తీసుకురాబోతున్నాం. భూములు ఉన్న ప్రతి ఒక్క ఆసామికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి పాలన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

సీఎం రేవంత్‌కి ఎంపీ ఈటల ఘాటు లేఖ

హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం హైడ్రాను ఏర్పాటు చేసింది. దీని ద్వారా అక్రమ నిర్మాణాలు.. నదీ గర్భంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు కూల్చివేతలో దూకుడుగా వ్యవహరిస్తుంది. దీంతో ఇళ్లు కోల్పోయిన బాధితుల ఆవేదనను రేవంత్ రెడ్డి సర్కార్ పట్టించుకోవడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాంటి వేళ సీఎం రేవంత్ రెడ్డికి మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆదివారం బహిరంగంగా లేఖాస్త్రం సంధించారు. తాను అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తినని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా సంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చెరువు కన్నతల్లి లాంటిదని ఆయన అభివర్ణించారు. కానీ హైదరాబాద్‌లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులకు, చేపలకు నిలయంలాగా లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ప్రస్తుతం భూగర్భంలో విషాన్ని నింపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి దుర్వాసననిస్తుందని చెప్పారు. ఆయా పరిసర ప్రాంతాల్లో ప్రజల రోగాలకు నిలయంగా మారిందన్నారు. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలా చేయకుండా.. 4 దశాబ్దాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్‌లలో ఇల్లు నిర్మించుకున్న నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని ఎంపీ ఈటల కుండ బద్దలు కొట్టారు. వారు గొల్లున ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టడం లేదన్నారు. వారు కడుపు కాలి మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డబ్బులు ఇస్తే కాదు.. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు.. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు.. ఇస్తున్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఎంపీ ఈటల రాజేందర్ రాసిన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలంటూ సీఎం రేవంత్‌కు ఈ సందర్భంగా ఈటల రాజేందర్ సూచించారు. ముఖ్యమంత్రిగా మీకేమీ అపరిమిత అధికారాలు లేవని

జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకుఆశ్రమ ఉన్నత పాఠశాలలో మరమ్మత్తు పనులు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్

సిర్పూర్ టి ప్రజాజ్యోతి అక్టోబర్ 7
జిల్లాలోని సిర్పూర్-టి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 30వ తేదీన హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ బాలుగా ఉన్నత పాఠశాలలో రాత్రి బస చేశారని, ఆ సమయంలో పాఠశాల వసతి గృహ పరిసరాలు, స్నానాలగదులు విద్యార్థులకు అసౌకర్యా%శీ%గా ఉండడాన్ని పరిశీలించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం దసరా సెలవుల నేపథ్యంలో పనులను వేగవంతం చేసి పాఠశాల పునః ప్రారంభించే సమయానికి పూర్తి సౌకర్యాలతో సిద్ధం చేయాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.

తప్పుదోవ పట్టిస్తున్నారు- సీతారామయ్య...

మందమర్రి , అక్టోబర్ 06(ప్రజాజ్యోతి) :
మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంటాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య

మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సింగరేణి యాజమాన్యం గతంలో లాభాల వాటా స్థూల లాభం చెప్పకుండా ఇన్వెస్టెంట్ పోను మిగిలినటువంటి నికర లాభాన్ని కంపెనీకి వచ్చిన లాభాలుగా చూపిందని అన్నారు. అందులో పర్సంటేజ్ ఇవ్వడం జరిగింది కానీ ఈ సంవత్సరం మొత్తం లాభాలు 4701 కోట్లు చూపిస్తూ దానిలో పెట్టుబడులు పోను మిగిలిన 2412 కోట్లు రూపాయలో 33% వాటా పంచితే కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టించడానికి వచ్చిన లాభం మీద తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలింద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ నాయకులు. జెట్టి మల్లయ్య, పిట్ సెక్రటరీ, మర్రి కుమార్, యాదవ్, ప్రభాకర్, ఆంథోని దినేష్, సదుల సంపత్, గుమ్మడి సంపత్ కాంట్రాక్టు సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంతో ప్రజలు హర్షం..

మందమర్రి , అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):
మందమర్రి మార్కెట్ కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ నుండి సాయిబాబా ఆలయం వరకు పూర్తయిన బిటి రోడ్డుతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా రోడ్డు నిర్మాణం లేక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సుమారు మూడు వందల మీటర్లకు 20 లక్షల రూపాయలు వెచ్చించి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రత్యేక





చొరవతో రోడ్డు నిర్మాణం పనులు జరిగాయి. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈ సుమతి, ఏ.ఇ అచ్చుత్ లు ప్రత్యేక పరివేక్షణలో నాణ్యమైన నిర్మాణాలకు నిలువుటద్దంల నిలిచిన ప్రముఖ కాంట్రాక్టర్ సిరాజ్ ఉర్ రెహ్మాన్ కాంపిణి రోడ్డు పనులను నాలుగు రోజుల్లో పూర్తి చేసింది. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేవలం రాత్రి సమయంలో పనులు ముమ్మరంగా మొదలై పూర్తి కావడంతో ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మ దసరా ఉత్సవాల నేపథ్యంలో అత్యధిక ప్రజలు ఈ మార్గంలో కాలినడకన నడుస్తారు.

నాలుగవ రోజు అన్నపూర్ణ దేవిగా అమ్మవారు

దండేపల్లి, ప్రజాజ్యోతి: మండలంలోని గూడెంలో దుర్గాదేవీనవరాత్రి ఉత్సవాలు నాలుగో రోజు కూడా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. సోమవారం బాలఅన్నపూర్ణ దేవిగా అమ్మవారిని అలంకరించారు. దేవత ఆరాధన, మంత్రపుష్ప వితరణ,అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారిని గాజుల దండలతోఅలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు.సమీప కాలనీల పిల్లలను పిలిచి కాళ్లకు పసుపురాసి, పిల్లలు గాజులు వేసి, ప్రసాదాలు పెట్టి, వాయినాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి,వందన, మమతా, అఖిల, శ్రీ వంగ్మాయి, లత, స్రవంతి, వసుంధర, స్నిగ్ధ, శ్రేష్ట, శాండీ,తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

భారీ బతుకమ్మతో ఆడి పాడిన డిఆర్డిఏ డి, ఆర్ డి ఓ మహిళా ఉద్యోగులు
ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి) దేవి శరన్నరాత్రి దసరా ఉత్స వాల్లో భాగంగా తెలంగాణ సం స్కృతికి నిలువెత్తున నిదర్శన మైన బతుకమ్మ సంబరాలు శ నివారం సాయంత్రం ఆదిలాబా ద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం జి సాయన్న ఆ ధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ బతుకమ్మ సంబరాల ను డిఆర్డిఏ మెప్మా మహిళా ఉ ద్యోగులు జిల్లా మహిళా సమా ఖ్య ఓబీలు కార్యవర్గ సభ్యులు డి ఆర్ డి ఏ సేర్ప్ మహిళా ఉ ద్యోగులైన డిపిఎం, ఎపిఎం, సి సిఎస్, ఎమ్మెస్సీసీలు, కార్యాల య ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొని రంగురంగుల పు వ్వులతో బతుకమ్మను సిద్ధం చేసి వేడుకలకు తీసుకువచ్చా రు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృత సంప్రదాయాలు తె లియజేసే పాటులతో మహిళా ఉ ద్యోగులు ఆడిపాడుతూ ప్రతి ఒక్క నృత్యం చేస్తూ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజీర్షా షా, జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి, పిడిఆర్ డిఓ జి సాయన్న ఏపి డి బండారి నిలేష్, మహిళా ఉ ద్యోగులతో కలిసి బతుకమ్మను పూజించి ఆర్తి చేశారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ రాజేర్షి షా మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో ఉద్యోగులు మహిళా సంఘాల సభ్యులతో కలిసి బతుకమ్మ వే డుకల్లో పాల్గొనడం చాలా ఆ నందంగా ఉందని అన్నారు.

మహిళలకు ఆటల పోటీలు నిర్వహించిన డిఆర్డిఏ అధికారి జి సాయన్న

బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలకు ఆట పోటీల నిర్వ హించి ఆదిలాబాద్ జిల్లా కలెక్ట ర్ రాజేర్షి షా బహుమతులు అందజేశారు. బతుకమ్మ వేడు కల్లో భాగంగా శనివారం ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డిఆర్డిఏ డి ఆర్ డి ఓ కార్యాలయ మహిళా ఉద్యో గులు జిల్లా సమాఖ్య ఓబీలు కార్యనిర్వాహక సభ్యులు డిఆ ర్డిఏ సేర్ప్ డిపిఎంస్, ఏపీఎంసీ, సీసీలు, కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘాల అసిస్టెంట్లకు ఆటలు పోటీలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆటలు నిర్వహించిన మూడు పోటీల లో పరువు పందెంలో బజార్ హత్నూర్ మండల సమాఖ్య అ ధ్యక్షురాలు లక్ష్మి కి మొదటి బ హుమతి రాగా రెండవ బహు మతి తలమడుగు మండలాని కి చెందిన బేగం, మూడవ బహుమతి బోథ్ మండలానికి చెందిన సీసీకి జిల్లా కలెక్టర్ రాజీర్షా షా, అదనపు కలెక్టరు శ్యామల దేవి, పిడి డి ఆర్ డి ఓ జి సాయన్న, ఏపీ డి బండారి నరేష్, గెలుపొందిన మహిళా ఉద్యోగులకు మహిళా సంఘ సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో భాగంగా డి ఆర్ డి ఎ డి ఆర్ డి ఓ సమ స్త ఉద్యోగులతో కలిసి బతుక మ్మ సంబరాలలో పాల్గొని మ హిళా ఉద్యోగులతో కలిసి ఆట పాటలాడుతూ జిల్లా కలెక్టర్ రాజేర్ష షా బతుకమ్మ ఆడారు.

బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవర ణంలో శనివారం డి ఆర్ డి ఏ, డి ఆర్ డి ఓ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడు కల్లో డిఆర్డిఏ డి ఆర్ డి ఓ సమ యంలోస్త ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ రాజేష్ బతుకమ్మ వేడుకల్లో ఉద్యోగులతో మహి ళా సంఘ సభ్యులకు కలిసి ఘ నంగా నిర్వహించిన బతుకమ్మ ఆటల పాటల్లో పాల్గొని అంద ర్నీ ఉ త్సాహపరిచారు. ఈ సం దర్భంగా ఉద్యోగులు జిల్లా కలె క్టర్ బతుకమ్మ వేడుకల్లో మా ఉ ద్యోగులతో కలిసి పాల్గొన్నం దుకు వారికి మహిళా ఉద్యోగు లు జిల్లా కార్యనిర్వాహక సభ్య లు మహిళా సంఘ సభ్యులు డిఆర్డిఏ సేర్ప్ఉద్యోగులు గ్రామ ఉద్యోగులు. కలెక్టర్ కు శుభా కాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో పిడి డిఆర్డిఓ జి సాయన్న అడిషనల్ పిడి బండారి నిలేష్ ఈజిఎస్ ఏపీడీ లు కార్యాలయ సిబ్బంది డి ఆర్ డి ఏ డిపిఎమ్స్ హేమలత బిట్లా గంగన్న ఏ శోభారాణి బి శోభారాణి బానోతు నరేందర్ జిల్లా సమాఖ్య అధ్యక్షులు కా ర్యదర్శులు వనజ తోడిశెట్టి ప్రే మల ఏపీఎం లు శోభ శ్రీనివాస్ స్వామి శుద్ధోధన్ శేఖర్ కిరణ్ కుమార్ మాధవ్ ప్రసాద్ భగ వాన్ లు మహిళా సీసీలు కా ర్యాలయ మహిళా సిబ్బంది, అడ్మిన్ సిబ్బంది, జిల్లా కార్యని ర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పద్మల్ పురి కాకో బాయి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

దండేపల్లి,ప్రజాజ్యోతి: దండేపల్లి మండలం గుడి రేవు గోదావరి నది ఒడ్డున వెలసిన పద్మ పూరి కాకోబాయి అమ్మవారికి పద్మలపురి

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ఆదివారం గిరిజనులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివాసీల సాంప్రదాయంగా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు పూజ కార్యక్రమానికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ, ప్రతి ఏటా దసరాకు అమ్మవారి ఆలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం గిరిజన సాంప్రదాయ ప్రకారం అమ్మవారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అన్ని హక్కులు కల్పించిందని ప్రతి ఒక్కరూ గిరిజన హక్కును సద్వినియోగపరుచుకోవాలని సూచించారు, అనంతరం అమ్మవారికి గోదావరి నది నుండి నీటిని

తీసుకువచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమేత సోము, వైస్ చైర్మన్ క కుమురం లింగారావు, ప్రధాన కార్యదర్శి కుంరం మోహన్ రావు , సలహాదారులు పెంద్రం రాం పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక జంగు మాజీ సర్పంచులు పెంద్రం శ్రీనివాస్ మరుసుకోల్ల లచ్చు పటేల్ అడయి కాంతారావు న్యాయవాది పెంద్రం గోపిఆదివాసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాని అంటిన బతుకమ్మ సంబరాలు :

వాంకిడి అక్టోబర్ 6(ప్రజా జ్యోతి బీ)
కుంరంభీమ్ వాంకిడి మండల కేంద్రంలో వివిధ వాడల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు, ఇంద్రనగర్ కాలనీలో మహిళలు వివిధ పాటలతో నృత్యాలు చేస్తూ, బతుకమ్మ సంబరాలు

తీసుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో నికోడే సురేష్, తూ మోజీ భాస్కర్, మండే బాబురావు, మరియు పూజ, రోజా, విభూతి సాయి ఈశ్వరి, సాయి జోష్ణ, సాయి స్ఫూర్తి, రజిత,శివాని, పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి: కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 6. (పజాజ్యోతి).
క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్-2024 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ పట్టణానికి వచ్చిన టీం సభ్యులు రాష్ట్రంలోని 33 జిల్లాలలో పర్యటిస్తారని అందులో నిర్మల్ నాలుగవ జిల్లా కావడం విశేషం అని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడాకారులను ప్రోత్సహించేందు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

ఆదివారం సిఎం కప్ ర్యాలీ జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా స్థానిక మంచిర్యాల చౌరస్తాలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్ లతో కలిసి ఆమె ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి కలెక్టర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా నుండి ఎన్టిఆర్ మినీ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి కప్ 2024 టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు గ్రామీణ యువత క్రీడాకారులుగా రాణించేలా రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి. ఈశ్వర్, డి.వై.యస్.ఓ బి. శ్రీకాంత్ రెడ్డి, పెటా ప్రెసిడెంట్ భూక్య రమేష్, ఒలంపిక్ సంఘ ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, అధికారులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాగులవాడ దుర్గా నవరాత్రి ఉత్సవాలు

నిర్మల్ జిల్లా , అక్టోబర్ 6 . (ప్రజాజ్యోతి).
నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక బాగులవాడలో గత 43 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిసంవత్సరం ప్రతిరోజు ఒక్కొక్క విదంగా అమ్మవారిని అలంకరిస్తు పూజలు జరుపుతారు. నవరాత్రులలో ప్రతిరోజు దాదాపు క్వింటాలు సగం బియ్యంతో అన్నదానాన్ని జరుపుతారు ,వందలాది మంది భక్తులు రుచికరమైన అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఈ ఉత్సవాలలో మొదటిరోజు అమ్మవారిని బాలిక రూపంగా బావించి సాలత్రిపురసుందరి అమ్మవారిగా ,రెండవరోజు గాయత్రీ అమ్మవారిగా అలంకరించి పూజిస్తారు అలాగే మూడవరోజు విశేషమైన శాఖాంబరీ అమ్మవారి అవతారంగా అనేకమైన కూరగాయలతో అమ్మవారిని అలంకరించి మరుసటిరోజు ఆ కూరగాయలను అన్నదానంలో వినియోగిస్తారు .అలాగే నాలుగో రోజు సంతానార్థం అమ్మవారిని లలిత త్రిపుర సుందరిగా విశేషమైన పలాలతో అలంకరించి పూజిస్తారు ఇక్కడ ఈరోజు అమ్మవారికి అలంకరించిన పండ్లు అర్చకుల ద్వార స్వీకరించినచో తప్పకుండ మంచి సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే మహాలక్ష్మీ అమ్మవారి అలంకరణలో అమ్మవారిని కొన్ని లక్షల కరన్సీతో అలంకరించి ఆరోజు వందలాది మంది మహిళలలచే సామూహిక కుంకుమార్చన నిర్వహిస్తారు. ఇక దుర్గాష్టమి రోజున జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తారు. ఆతర్వాత తొమ్మిదో రోజు అమ్మవారిని అనేకమైన నిమ్మకాయలు ,గుమ్మడికాయలు తో అలంకరించి దుష్ట శక్తులను చెండాడే మహిషాసుర మర్థిని అమ్మవారిగా పూజిస్తారు. ఆ మరుసటి రోజైన విజయదశమి రోజున ఉదయమే అమ్మవారిని రాజరాజేశ్వరి అమ్మవారిగా అలంకరించి కాలనీలో గల ప్రతి ఇంటి నుండి మంగళహారతిని తీసుకవచ్చి దాదాపు 108కి పైగా హారతులతో వైభవంగా పూజలను నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారి అలంకరణలు వివిధ పూజాకార్యక్రమాలన్ని స్తానిక వేదపండితులు ఆచార్య కళ్యాణ్ వైదిక నిర్వహణలో జరుగుతాయి ,ఆఖరి రోజైన దసర ,విజయదశమినాడు దుర్గా నవరాత్రి ఉత్సవాలు పూర్తవుతాయి.

విద్యతోనే సమాజంలో గుర్తింపు : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల

ఎంబీబీఎస్ సీటు సాధించిన వెడ్మ మనిషాను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కష్టపడే తత్త్వం పట్టుదల కృషి ఉంటే ఏదైనా సాధింపచ్చని అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో లక్ష్యం గొప్పదై ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు బానిస కావద్దని,నిత్యం పుస్తకాలను చదువుతు ఉండాలని సూచించారు. సమాజంలో అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. మనీషా వైద్య రంగంలో ఉన్నత చదువుల చదువుకొని ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ శ్యాంరావ్ టీచర్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి

వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

కల్వకుర్తి అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

ఉత్సవాలను సమిష్టిగా అందరూకలిసిఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి అన్నారు.
శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తిలో శరన్నవరాత్రి మహోత్సవాలలో అమ్మవారి అలంకారాలలో నాల్గవ రోజు శ్రీ రాజరాజేశ్వరీదేవిరూపంలో భక్తులకు దర్శనమివ్వడం ఇచ్చారు సకల భువన బ్రహ్మాండాలకు రాజరాజేశ్వరీ దేవి ఆరాధ్య దేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈ దేవిని "అపరాజితాదేవి"గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. రాజరాజేశ్వరి స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. పరమేశ్వరుడి అంకం అమ్మకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది.
దేవాలయం లో ఉదయం నుండి ప్రాతః కాల పూజలతో మొదలుకొని అభిషేకము, ప్రత్యేక అలంకరణ గావించి దంపతులచే రెండు పర్యాయాలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరిగింది.
కుంకుమార్చన లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా, లలితా సహస్ర నామాలు మరియు వేద పండితులచే వేద పఠనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి మాట్లాడుతూ వాసవి మాత కృపతో ప్రజలందరూ చల్లగుండాలని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో

అమ్మవారిని పూజించాలని ఆయన కోరారు అనంతరం ఆలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు ఘనంగా సన్మానించి అమ్మవారి ఫోటోలు జ్ఞాపికగా అందజేశారు. అనంతరం సాంస్కృతిక వినోద కార్యక్రమాలు, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ మరియు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.
సాయంత్రం బతుకమ్మ పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.
బతుకమ్మ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు బతుకమ్మ పాటలతో, దండియా కొలాటాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లిపోయింది.
దేవాలయ ట్రస్ట్ చైర్మన్ శ్ జూలూరి రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంభూపాల్ రెడ్డి, నేరెళ్ల శేఖర్ రెడ్డి, దుర్గాప్రసాద్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి

శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్, అవోప మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయంలో హుండీ చోరీ

గద్వాల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి):
అయిజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి గేటు తలాలు ధ్వంసం చేసిన దుండగులు హుండీ చోరీ

చేశారు. ఆదివారం ఉదయం తాళాలు పగలగొట్టిన విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆలయానికి చేరుకున్న ఎస్సై విజయభాస్కర్ చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీం డాగ్ స్క్వాడ్డు తో వివరాలు సేకరించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

ఎంపీ మల్లురవి కి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 06:

అలంపూర్ నియోజకవర్గం అలంపూర్ తాలూకా అలంపూర్ జోగులాంబ ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల

సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ,మల్లు రవి,వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మరియు ఇతరులు అలంపూర్ జోగులాంబ ఆశీస్సులు తీసుకోవడానికి వెళుతున్న సమయంలో అనంతరం ముందుగా బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఎర్రవల్లి స్టేజి సమీపంలో గజమాలతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు. ఈకార్యక్రమంలో గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య,అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ జోగులరవి,కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి, గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,కొండేరు వెంకటేష్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

నేడు జిల్లాలో మంత్రి కొండా సురేఖ పర్యటన: కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ అక్టోబర్6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోపర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఉదయం 12:00 గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్ పోర్ట్

నుండి ప్రత్యేక హెలికాప్టర్లు బయలుదేరి 12 :50 గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకుంటారు.
అనంతరం రోడ్డు మార్గాన ఉమామహేశ్వర దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడినుండి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని భోజనానంతరం అచ్చంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి పాల్గొని, సాయంత్రం 4:20 గంటలకు హెలికాప్టర్ ద్వారా తిరిగి మెదక్ జిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడే రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కల్వకుర్తి అక్టోబర్6(ప్రజా జ్యోతి):
సోమవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గానికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ లో బయలుదేరి 3 గంటలకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుంటారని, అక్కడి నుండి 3:30 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభించి, సాయంత్రం 4 గంటల నుంచి 5:30 గంటల వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ

ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు కల్వకుర్తి పట్టణంలోని సిసి రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీ ని ఇంటర్ స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనుల్లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పాల్గొంటారని ఆయన తెలిపారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 5:45 గంటలకు కల్వకుర్తి మండలం లోని గుండూర్ చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభించి,అనంతరం సాయంత్రం 6:00 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారని కలెక్టర్ తెలిపారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో నేడు వాసవి మాత శ్రీ లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు

గద్వాల అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
త్రిపురాత్రయంలో రెండో శక్తి శ్రీ లలితాదేవి

అలంకారము, త్రిమూర్తులకన్నా ముందు నుండి ఉన్నది కాబట్టి,త్రిపుర సుందరి అని పిలవబడుతుంది. శ్రీ చక్ర అధిష్టాన శక్తి పంచదశాక్షరి అధిష్టాన దేవతా, ఆదిశంకరాచార్యులు శ్రీ చక్ర యంత్రాన్ని ప్రతిష్టించక పూర్వం ఈ దేవి ఉగ్రరూపిణిగా చండీ దేవిగా పిలువబడేది. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నాలుగవ రోజు ఆశ్వీజ శుద్ధ చవితి ఆదివారం రోజున మల్దకల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాతను శ్రీ లలితా దేవిగా అలంకరించి,ప్రత్యేక పూజలు అర్చకులు రవి నిర్వహించారు. ఉదయం దేవాలయంలో గోపూజ,సరస్వతి హోమాన్ని చైతన్య చారి నిర్వహించారు. ఈ సందర్భంగా విశిష్ట పూజాదాతలు చిందుకూర్ సోమశేఖర్ ఆరగిద్ద, పళ్ళ చిన్న నరసింహయ్య,పల్లా నరసింహయ్య మల్లెం దొడ్డి,విశేష పూజ దాతలు ఇల్లూరు గంగాధర్, వెంకటేశ్వర ఏజెన్సీ గద్వాల,కట్టా తిమ్మయ్య,బాదం రాజు,పళ్ళ వీరయ్య,మంత్రాలయ జనరల్ స్టోర్,అభిషేక పూజ దాతలు గణేకల్ రామకృష్ణ,బిల్లా కంటి రాజు హైదరాబాద్,పచ్చి పులుసు యాదగిరి గద్వాల నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలకు క్రీడలు నిర్వహించారు. అనంతరం రాత్రి కుంకుమార్చన,మహా మంగళహారతి,బతుకమ్మ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, సంఘ స్థాపకులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,యూత్ అధ్యక్షులు నరహరి ప్రవీణ్,మహిళా సంఘం పద్మజ,సలహదారులు సత్యనారాయణ, సాయికుమార్, పల్లా తిమ్మయ్య,గంగాధర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 06:
అలంపూర్ లో ఆదివారం రోజున జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానములో,నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు

రవి, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యేఎస్ఏ,సంపత్ కుమార్,మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య,వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి,డిసిసిబి ఉమ్మడి పాలమూరు జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాద్మీ శివకుమార్ లు దర్శించుకున్నారు. వీరికి మంగళ వాయిద్యాలతో, ఆలయ సంప్రదాయాల ప్రకారంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. వారు స్వామివారికి,పట్టు వస్త్రాలు సమర్పించారు. దర్శనంతరం తీర్థ ప్రసాదాలు,దైవ ఆశీర్వాదాలు ఆలయ అర్చకులు అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇలా దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది మరియు అల్లంపూర్ ప్రజలంతా కూడా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు కూడా సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నాము అనీ మాట్లాడడం జరిగింది. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి

- టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ
- పట్టణంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం

నాగర్ కర్నూల్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టు అందరికీ ప్రభుత్వపరంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి జర్నలిస్టుల ప్రాణాలను కాపాడాలని టి యు డబ్ల్యూ ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ అసోసియేషన్ భవనంలో టియుడబ్ల్యూజే జర్నలిస్టుల ఐజేయు ఆత్మీయ సమ్మేలానికి అధ్యక్షత జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, హాజరై ప్రసంగిస్తూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక యూనియన్ ఐజేయు అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాల్లో వార్తలు రాసిన క్రమంలో జర్నలిస్టులపై దాడులు చేసి జర్నలిస్టుల ప్రాణాలను పొట్టన పెట్టుకున్న నేపథ్యంలో జర్నలిస్టుల పక్షాన నిరాహార దీక్షలు చేసి ప్రతిఘటించిన ఏకైక యూనియన్ ఐ జే యు యూనియన్ అని విరాహత్ అలీ పేర్కొన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతంలో జర్నలిస్టులుగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు బానిసలుగా చూసిన

యాజమాన్యాన్ని కనువిప్పు కలిగే విధంగా గ్రామీణ జర్నలిస్టుల పక్షాన ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇప్పించిన ఘనత టియుడబ్ల్యూజే ఐజేయు దే అన్నారు. టి యు డబ్ల్యూ ఐజేయు సంఘం ఏ ప్రభుత్వానికి అనుసంధానంగా విధులు నిర్వహించబోదని జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘం అని ఆయన పేర్కొన్నారు. ఇచ్చే అక్రిడేషన్ కార్డులలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి జర్నలిస్టుల వృత్తిలో కొనసాగుతున్న నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇచ్చే విధంగా యూనియన్ తరపున చర్యలు చేపడతామన్నారు. జర్నలిస్టులకు వైద్య, విద్యతోపాటు గృహాలు మంజూరు చేసే విధంగా యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. జర్నలిస్ట్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎంతో ప్రావీణ్యత కలిగిన వ్యక్తి అని తద్వారా జర్నలిస్టుల పక్షాన ప్రభుత్వం తరపున చర్యలు చేపట్టి త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడే విధంగా ఆయన దినచర్య కొనసాగుతుందని విరాహత్ అలీ పేర్కొన్నారు. గతంలో వ్యాసాలు రాసిన జర్నలిస్టులపై దాడులు నిర్వహించి భయభ్రాంతుల గురిచేసిన పోరాడిన ఘనత టియుడబ్ల్యూజేయుకే దక్కిందన్నారు. గతంలో వార్తలు రాసే క్రమంలో పోలీసులకు నక్సలైట్లకు ఎదురెదురుగా ఎన్కౌంటర్లో జర్నలిస్టు మృతిచెందగా ఏ బుల్లెట్ తో చనిపోయాడని నిర్ధారించడానికి నిరసనలు తెలిపి జర్నలిస్టు ఏ బుల్లెట్ తో చనిపోయాడు నిర్ధారించుకోవడంతోపాటు ప్రభుత్వపరంగా జర్నలిస్టు కుటుంబానికి ఆదుకోవడం జరిగిందని ఆ సంఘటనను ఆయన నెమర వేసుకున్నారు. జర్నలిస్టుల అకాడమీ చైర్మన్ జర్నలిస్టుల పక్షపాతిగా వివరిస్తారని తమకు నమ్మకం ఉందని విరాహత్ అలీ వివరించారు. అంతకుముందు జర్నలిస్టులు టి యు డబ్ల్యూ ఐ జే యు యూనియన్ లో సభ్యత్వం తీసుకొని యూనియన్ లో చేరారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్యామ్, రాములు, లక్ష్మీపతి, పందిరి శ్రీధర్, సాయిబాబా, బాలరాజు, శేఖర్ ,యూనియన్ ప్రతినిధులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారుఖ

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ పట్టణంలోని వినాయక్ నగర్ కు చెందిన నర్సిములు కుమారుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి చనిపోవడం జరిగింది. నర్సిములు కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉండడంతో ఆయన అంత్యక్రియల కోసం సురక్ష ఫౌండేషన్ వారు ఆయన కుటుంబసభ్యులను కలిసి అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం

అందించారు. ఈ కార్యక్రమంలో సురక్ష ఫౌండేషన్ ప్రతినిధులు రామకృష్ణారెడ్డి, మల్లీనాథ్,లింగా రెడ్డి,వాహిద్,శివరాజ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళి నాయక్ జన్మదిన వేడుకలు

ఇనుగుర్తి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి): మహబూబాద్ శాస నసభ్యులు డాక్టర్ మురళి నాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం ఇనుగుర్తి మండల కార్యాలయంలో ఘనంగా ని ర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా ఇనుగుర్తి మండలం లోని పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తు న హాజరై మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంత రం త్వరలోనే ప్రభుత్వ కార్యాలయాలు తెస్తానని హామీ ఇ వ్వడం జరిగింది.గత కొద్ది రోజుల క్రితం ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి మండలానికి సంబంధిం చిన ప్రభుత్వ కార్యాలయాలు గురించి వివరించగా సాను కూలంగా స్పందించి త్వరలోనే కార్యాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఎల్లవేళలా నా వెన్నంటూ ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలందరీని ఎప్పుడు మరిచిపోలేనన్నారు.

అదేవిధంగా ప్రభుత్వ సంక్షే మ పథకాలను ఇనుగుర్తి మండలం నుంచే ప్రారంభిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిన్నా ల కట్టయ్య,ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేం దర్,బైరు అశోక్ గౌడ్,కొట్టం మహేందర్ రెడ్డి,గంజి శ్రీనివా స్ రెడ్డి,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ చం దు, రావుల మల్లేశం,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,మాజీ ఎంపిటిసిలు భూక్య భద్రమ్మ మీటు నాయక్,మామిడి జ నార్ధన్,మండల నాయకులు భూక్య జీవన్,దేవులపల్లి వెంక న్న,శ్రీనివాస్ రెడ్డి,యూత్ నాయకులు కొట్టం చరణ్ రెడ్డి, గండు అజయ్ తో పాటు వివిధ వివిధ గ్రామల పార్టీ అధ్య క్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడో సారి మార్కెట్ ఛైర్మన్ పదవి ఆత్మకూరు మండలానికే



- ఆత్మకూరు మార్కెట్ చైర్ పర్సన్ గా బీరం సునంద సుధాకర్ రెడ్డి
- మాజి ఎంపిపి కి చైర్మన్ పదవి
- ఎమ్మెల్యే లు ప్రకాష్ రెడ్డి, నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ
- హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు

ఆత్మకూరు, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి): ఆత్మకూరు వ్య వసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం శనివా రం ఉత్తర్వులు జారీ చేసింది. వరుసగా మూడో సారి చైర్మన్ పదవి ఆత్మకూరు మండలానికి దక్కడంతో ప్రజలు, నాయకులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో గూడెప్పాడు కు చెందిన కాంతాల కేశవ రెడ్డి, అక్కంపేటకు చెందిన బొళ్లబోయిన రాధ చైర్మన్ గా చేశారు. వీరిద్దరూ ఆత్మకూరు మండలానికి చెందిన వారు. మూడవ సారి ఇప్పుడు నూతన చైర్ పర్సన్ గా గూడెప్పాడ్ గ్రామానికి చెందిన ఆత్మకూరు మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి ని నియమించారు. వైస్ చైర్మన్ గా హాసన్ పర్తి మం డలం అన్నసాగర్ గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి తిరుపతి, సభ్యు లుగా కాడబోయిన రమేష్ (ఆత్మకూరు), పిట్టల రాజేందర్(నీరుకుళ్ల), షేక్ నవీర్(హాస్ బుజుర్గు), శానబో యిన రవి(దామెర), దామెర శంకర్ (ఒగ్లాపూర్) , లక్కిడి సుజాత (ఊరుగొండ), ముండ్రాతి భిక్షపతి (పులుకుర్తి), పల్లె దయాకర్ (జయగిరి), గౌరు రాజిరెడ్డి(నాగారం), జాడి రాజీవ్ గాంధీ (సీతంపేట), పాడి గణపతిరెడ్డి, సీహెచ్ భానుప్రకాష్ లను నియమించారు.

*** రైతు కుటుంబం నుండి రాజకీయ నేతగా ఎదిగి..**

బీరం సునంద సుధాకర్ రెడ్డి రైతు కుటుంబం నుండి రాజ కీయ నేతగా ఎదిగారు. సర్పంచి నుండి మార్కెట్ చైర్మన్ గా ఎదిగి నియోజక వర్గ ప్రజల్లో గొప్ప నాయకుడిగా పేరు పొందారు. 2001 నుండి 2006 వరకు గూడెప్పాడ్ సర్పం చిగా పదవి బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2011 వరకు ఉమ్మడి ఆత్మకూరు మండలం ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూ ఆత్మకూరు దామెర మండలాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తూ ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం తీవ్ర కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన బీ రం సునంద సుధాకర్ రెడ్డి సేవలను గుర్తించి చైర్మన్ పద విని అప్పగించారు. ఆత్మకూరు దామెర హాసన్ పర్తి మూ డు మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీ రం సునంద సుధాకర్ రెడ్డి కి కీలక పదవిని అందించేందు కు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ సహకారంతో ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందని బీరం సునంద సుధాకర్ రెడ్డి తెలిపారు. వారి సహకారానికి ఎప్పటికి రుణపడి ఉం టానని మూడు మండల ప్రజల కు అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపేతం చేస్తూ రైతు సమస్యలు పరిష్క రిస్తానన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు.

కొండాను కలిసిన గడ్డం సుధాకర్

*** నిరుద్యోగ కళాకారుల వివరాల జాబితా అందజేత**

వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి): వరంగల్, హన్మ కొండ పరిదిలో ఉన్న నిరుపేద ఉద్యమ కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని మాజీ ఎమ్మె ల్సీ, కాంగ్రెస్ నేత కొండా మురళీధర్ రావు కళాకారులకు హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఆదివారం కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సకల కళ సాంస్కృ తిక మండలి వ్యవస్థపాక అధ్యక్షులు గడ్డం సుధాకర్ కళాకా రుల పేర్ల వివరాల జాబితాతో కూడిన వినతి పత్రాన్ని కొం డా మురళీధర్ రావుకు అందజేశారు. ఈ సందర్భంగా కొం డా మురళీ మాట్లాడుతూ నిరుపేద ఇండ్లు లేని కళాకారుల కు తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత పాలకులు తెలంగాణ ఉద్యమ కళాకారులను విస్మరించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పూర్తిగా కళాకా రుల ఆటపాటలతోనే సాధ్యమైందని తెలిపారు. అలాంటి నిరాధారణకు గురైన కళాకారులకు సరైన న్యాయం చేస్తా మని, ప్రత్యేకంగా కళాకారుల కాలనీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట తప్పేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ కుమార్, సకలకళ సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకర్ మరియు అధిక సంఖ్యలో కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నాల్గోవరోజు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గామాత

నర్సంపేట:ప్రజాజ్యోతి నర్సంపేట నియోజకవర్గం మున్సి పాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమం నాల్గోవరోజు అ త్యంత వైభవంగా జరిగినది ఈరోజు లలిత త్రిపుర సుంద రి దేవి అవతారంలో పూజలు గావించడం జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచ మ్మతల్లి మహిళా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ పూజలు జరిపించడం జరిగినది. అమ్మవారి విగ్రహ దాత కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులో ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో వుండాలని కోరుకోవడం జరిగినది.

ఈ యొక్క కార్యక్రమంలో వార్డులోని అమ్మవారి భక్తులు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ తాళ్లపల్లి కళ్యాణి మామి డాల యాదమ్మ మామిడాల కవిత అదర్ సండే రమాదేవి కోలా పద్మ రావిళ్ళ పద్మజా ఉదయగిరి లక్ష్మి వేముల సుని త శ్రీరాముల స్వరూప రాళ్ళబండి సరోజన సూత్రపు సరిత శ్రేర్ల శ్రీనివాస్ డ్యాగల ప్రియంక దేశిని సంఘవి బొల్ల సుమ మమిడాల సరోజన గద్దె కోటేశ్వరి ఇప్ప గణేష్ తది తరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందడం జరిగినది.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

- మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం
- డీఎస్సీ నియామకాలో ఎస్సీల ఉద్యోగాలు నిలిపివేయాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి): మహాదే వపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వ ర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సీలలోని 59 కులాలకు వర్గీకరణ ఫలాల ను ఇంప్లిమెంట్ చేయాలని అదే కాకుండా మొన్న డీఎస్సీ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిన దాన్ని చూస్తూ ఊరుకునేది లేదని అట్టి నియమాకాల్లో ఎస్సీల నియామకాలు ఆపాలని మిగతా వర్గాలను బర్త్ చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అ న్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీన అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మాదిగలు మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వానికి హెచ్చరిక చేసే విధంగా మన ఉద్యమం ఉండాలని ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ,మండల ఉపాధ్యక్షులు చింతకుంట సదానందం, యువజన ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకులు బెల్లంపల్లి ప్రవీణ్ కుమార్, చింతకుంట్ల సదా నందం,చింతకుంట్ల రాము,కొలుకూరి శ్రీకాంత్, టౌన్ ఉపాధ్యక్షులు కొయ్యల సమ్మయ్య, టౌన్ ప్రధాన కార్యదర్శి లింగాల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి అవతారంలో శ్రీ దుర్గ భవాని

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): మండలం లోని తాటికొండ గ్రామంలోఆదివారం రోజున కనక దుర్గా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా 4 వ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో దుర్గ భవాని దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు అమ్మ వారికి పంచామృత అభిషేకం, అర్చన, నిత్య హోమం, నిత్య పూర్ణాహుతి, శ్రీ లలితా త్రిపుర అందరి మూల మంత్ర యాగం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సామూ హిక కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంత రం భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నా రు. ఈ సందర్భంగా పురోహితుడు జీడికంటి వరుణాచార్యులు మాట్లా డుతూ దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 07 న శ్రీ అన్న పూర్ణాదేవి , 08 న శ్రీ మహాలక్ష్మి దేవి, 09 న శ్రీ సరస్వతి దేవి , 10 న శ్రీ దుర్గా దేవి, 11 న శ్రీ మహిషాసుర మర్దిని దేవి , 12 న శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తుకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజ రై శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వములు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనకయ్య, పర్శ రాజు, అక్కెనపెల్లి రా ములు, ఎడమ నాగరాజు, పండుగ రవి, పండుగ ఉప్పలయ్య, దామె ర రాంబాబు, పోలు వికాస్, పండుగ సత్తయ్య,మావురపు రాజశేఖర్, వెంకటయ్య, నారబోయిన గోపాల్, పండుగ సుధాకర్, భక్తులు తదిత రులు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ విరాళం

ఆత్మకూరు, అక్టోబర్ 06, (ప్రజా జ్యోతి): ఆత్మకూరు మండల కేం ద్రంలో పునర్నిర్మాణంలో ఉన్న పంచముఖ శివాలయానికి గూడెప్పాడ్ గ్రామానికి చెందిన వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవిందర్ రెడ్డి విరాళం అందించారు. రవీందర్ రెడ్డి తల్లి తండ్రులు శ్రీమతి సుశీల, కీ.శే. రాజి రెడ్డి పేరుతో 50,111/- రూపాయలు విరా ళం అందించారు. ఈ సందర్భంగా కాకతీయుల నాటి పురాతన శివాల యాన్నీ పునర్నిర్మించి మహర్దశ తీసుకు వస్తున్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులను, ఆర్థికంగా చేయూత అందించిన గ్రామస్తులను ఆ యన అభినందించారు. పంచముఖ ఆలయాలు దేశంలోనే చాలా అ రుదు అని పేర్కొన్నారు. ఇలాంటి ఆలయాలు భవిష్యత్తు తరాలకు తర గని సంపదగా నిలిచిపోతాయని కొనియాడారు. విరాళం అందించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ కు ఆలయ కమిటీ, గ్రామస్తులు కృతజ్ఞ తలు తెలిపారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి...

*** క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బొట్టు రమేష్.**

కేసముద్రం, అక్టోబర్ 06(ప్రజాజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని బొట్టు రమేష్ తెలిపారు. ఆది వారం నాడు కేసముద్రం మండలం రంగాపురం గ్రామంలో క్రికెట్ టో ర్నమెంట్ను ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా బొట్టు రమేష్ క్రికెట్ ఆడి సందడి చేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ..క్రిడల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.క్రిడలలో గెలుపు ఓటములు సహజమని,గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలన్నారు.అలాగే క్రీడల ను నిర్వహించే నిర్వాహకులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బెరువాడ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య,జూకంటి కుమార్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 30న నరకాసుర వధ

వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి): నరక చతుర్దశిని జరుపుకు న్న తర్వాతే దీపావళి పండుగ జరుపుకొనుట మన సాంప్రదాయమని పండితులు తెలిపినందున అక్టోబర్ 30(బుధవారం) రోజున నరకా సుర వధ ఉత్సవములు జరుపుటకు నిర్ణయం తీసుకున్నామని ఉత్స వ కమిటీ అధ్యక్షులు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నా రు. ఆదివారం నగరంలోని ఉర్సులో మరుపల్ల రవి అధ్యక్షతన కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మరుపల్ల రవి మాట్లా డుతూ నరకాసుర వధ ఉత్సవములు తిలకించిన తర్వాతనే దీపావళి నోములు జరుపుకుంటే పుణ్యఫలం ఉంటుందని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని ప్రజలను కోరారు. ఉత్సవాల ఏర్పాట్లు కొరకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు, మేయర్ గుండు సుధారాణి, పోలీస్ కమిష నర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ సత్య శారద, మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడె లకు వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో నరకాసుర వద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు, కోశాధికారి కనుకుంట్ల రవి, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, కార్యవర్గ సభ్యులు దూడే కొమురెల్లి, మరుపల్ల శివ, అంకం రామనాథం, తొటం నర్సింహా, కొమ్ము రాజు, పోలం రంజిత్, మంద పవన్ లు పాల్గొన్నారు.

మాడుగురి పోతరాజు-రాజేశ్వరమ్మ చారిటీ ట్రస్ట్ ,నూతన గ్రంథాలయ ప్రారంభం

ఏటూరునాగారం, అక్టోబరు 6, (ప్రజా జ్యోతి) మండల కేం ద్రంలో కీర్తిశేషులు మడుగురి పోతరాజు -రాజేశ్వరమ్మ గారి జ్ఞాపకార్థం చారిటీ ట్రస్ట్ మరియు గ్రంథాలయ ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క తనయుడు రాష్ట్ర యువజన కార్యదర్శి సూర్య , మండల కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య మాట్లా డుతూ స్వతంత్ర సమరయోధులు గ్రామ సర్పంచ్ మరియు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసి, కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘమైన ప్రయాణం చేసి, రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకుని, ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కి బలమైన పునాదులు వేసి,మారుమూల ప్రాం తాల అభివృద్ధికి కృషి చేసిన ఆయన పేరు మీద మంచి పనులు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,మాడుగురి ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఎండీ వలియాబీ సలీం,మండల ఉపాధ్యక్షులు ఈసం నర్సయ్య, యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్వ సాయి, మండల యూ త్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, బండారి లక్కీ, ఎండీ పరుక్, ముస్తఫా, ఎండీ అలీ,వలస తిరుపతి,వెలగందుల మాధవ్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, సద్దాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ప్రసాద వితరణ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య

ఏటూరునాగారం, అక్టోబర్ 6, (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో దుర్గామాత ఆలయం నందు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి, మంత్రి సీతక్క తనయుడు ధనసరి సూర్య విచ్చేసి లోకాలను కాపాడే తల్లి దుర్గా మాత ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుతూ ప్ర త్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన ప్రసాద వితర ణ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమ ట రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్,మాడుగురి ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఎండీ వలియాబీ సలీం,మండల ఉపాధ్య క్షులు ఈసం నర్సయ్య,యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్వ సాయి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్, బం డారి లక్కీ, ఎండీ పరుక్, ముస్తఫా, ఎండీ అలీ,వలస తిరుప తి,వెలగందుల మాధవ్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్, సద్దాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహ పథకంతో నెరవేరనున్న పేదింటి కల

***వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

వర్ధన్నపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి): పేదల సంక్షేమం కోసం కాం గ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాల హామీలో భాగంగా ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇండ్ల పథ కం ద్వారా పేదింటి ఇం డ్ల కల నెరవేరనుందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపే ట మండల అధ్య క్షులు ఎద్దు సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ... గత కొన్ని సంవత్సరాలుగా పేదలకు ఇండ్లు రాలేద న్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మీద ఏదో రకంగా పేదలకు సంక్షేమం చేకూరింది అన్నారు. ఇప్పటి ప్రభుత్వ హాయంలో అక్టోబర్ 15 నుంచి ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రతి గ్రామ గ్రామాన లబ్ధిదారు లను గుర్తించి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటుందని అన్నారు. ఎలాంటి అవకతవక లేకుండా గ్రామం లో ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని పేర్కొ న్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరా జు , ప్రతి పేదింటి బిడ్డకు న్యాయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు..

శ్రీ దేవి నవరాత్రులలో మహా అన్నప్రసాద వితరణ

హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ సిటీ, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు ని యోజకవర్గం లోని 34వ డివిజన్ శివనగర్ లో దేవి భ్రమరాం బికా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉత్సవ కమిటీ వారిచే మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించా రు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు మాజీ ఎమ్మెల్యే న న్నపునేని నరేందర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకుడు కలకొండ అభినాష్, తొగరి వేణు, విగ్రహ దాత మిట్టపల్లి సదాశివరావు సుజాత,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

హుజూర్ నగర్ అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయాన్నే మహిళా భక్తులచే కుంకుమ పూజ విశేష హారతులు అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి భజన సంకీర్తన వైభవంగా జరిగాయి. శ్రీ కనకదుర్గ అమ్మవారు పక్షం తిథులను అవతరించి పంచదశాక్షరి మంత్రానికి అధిష్టాన దేవతగా కాలచక్రాన్ని నియంత్రించే శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అష్టదిక్పాలకులను నవగ్రహాలను శక్తి సమన్వితం చేసే ఉపాసన కలగచేయటమే దేవి అలంకరణలోని అంతర్యమని దేవిని దర్శిస్తే ఆత్మశక్తిని కలగజేస్తుందని ఆలయ ప్రధాన పూజారి రంగబట్టా చార్యులు అన్నారు. గుడిసేవానంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ లక్ష్మీపార్వతి దంపతులు కోట రాము శంబులింగం జన మంచి శ్రీనివాస శర్మ కళ్యాణి బోనాల శ్రీనివాస్ చంద్రకళ మాశెట్టి కృష్ణయ్య దంపతులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

భవాని నగర్ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

కోదాడ టౌన్ అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)

స్థానిక 19వ వార్డులో భవాని నగర్ గణేష్ టెంపుల్ వద్ద గుడి చైర్మన్ తుమ్మలపల్లి అజంతా భాస్కర్ ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మండపం వద్ద మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు .అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంతో భక్తులను

ఆకట్టుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు పూజ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు కాసాని కళ్యాణి మల్లికార్జున్ రావు, కుమార్తె లలితా శ్రీ (డాలి) చంద్రహాస్,కమిటీ సభ్యులు అన్సూరి నర్సిరెడ్డి, ధారావత్ హాజీయ నాయక్, సీతారామారావు, చెంచు రామయ్య ,గాయం వెంకటరెడ్డి, జెట్టి రామిరెడ్డి, వేనెపల్లి ప్రసాద్ రావు, అనంతుల రాము, కుంకుమ పూజలో పాల్గొన్న వాసవి వనిత సభ్యులు స్ఫూర్తి కిట్టి సభ్యులు పబ్బా గీతా దేవి, తుడుపునూరి మంజుల, కొండూరు మాధవి, బుగ్గారపు రేఖా రాణి, శివకోటి రజిత, కందిబండ విజయలక్ష్మి ,చారు గండ్ల ప్రవీణ, రణబోతు చైతన్య, బ్రాహ్మణపల్లి భార్గవి ,గుడు గుంట్ల రోజా, కిలారు సీత, విశ్వ జ్యోతి ,శేషు కుమారి, సూర్య కళ ,సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నడిగూడెం ,అక్టోబర్ 6 ,ప్రజా జ్యోతి:

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం నడిగూడెం, రామాపురం గ్రామాలలో పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మహాసభలు నిర్వహించారు. మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన

సిపిఎం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నడిగూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా అనంతుల కృష్ణయ్యను, రామాపురం శాఖ కార్యదర్శిగా మోహన్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు దేవరం వెంకటరెడ్డి,ఏనుగుల వీరాంజనేయులు, కోరట్ల శ్రీనివాస్, వీరయ్య వెంకటేశ్వర్లు,రాములు, పవన్,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రబలుతున్న డయేరియా

వెంటనే స్పందించిన అధికారులు
వారం రోజులపాటు ప్రత్యేక క్యాంపు

చింతలపాలెం అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) :- చింతలపాలెం మండల కేంద్రంలో డయేరియా ప్రబలటంతో వైద్య అధికారులు ఆదివారం ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బజారు లో ఎక్కువగా కేసులు నమోదు అవడంతో అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువల వద్ద, ట్యాంకులు వద్ద బ్లీచింగ్ చేయించారు. గ్రామంలో ఇప్పటివరకు 6 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా

ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంపు వద్ద వైద్య అధికారులు మాట్లాడుతూ కలుషిత నీరు వల్ల డయేరియా వ్యాపిస్తుందని, గ్రామంలోని నీటిని టెస్టులకు పంపిస్తున్నమని అన్నారు. ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, వారం రోజులు పాటు మండల కేంద్రంలో మెడికల్ క్యాంపు అందుబాటులో ఉంటుందని ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెంటనే డయేరియాను అదుపులోకి తీసుకురావాలని సాధ్యమైనంతవరకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మెడికల్ క్యాంప్ లో మెడికల్ ఆఫీసర్ సీతా మహాలక్ష్మి, సిహెచ్ఓ వినోద్, సూపర్ వైజర్ కుమారి, ఎం ఎల్ హెచ్ పి సచిన్, ఏఎన్ఎం కళ్యాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు లో నూతనంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ బిల్లులు పెంచాలి

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి మెమోరండం అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)

ఆలేరు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

పాఠశాలను ఏర్పాటు చేయాలని, మెస్ బిల్లులను పెంచాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క కి ఆదివారం రోజు మెమోరండం అందజేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ బిల్లులను పెంచాలని కోరుతూ. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఎస్సి,ఎస్టీ పేద విద్యార్థులు ఉన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆలేరు నియోజకవర్గానికి కూడా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం శ్రీ బట్టివిక్రమార్క గారికి మంత్రుల తో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమోరండం అందజేశారు.

ఘనంగా శ్రీ వైష్ణవి వైష్ణవి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ పడాల శ్రీనివాస్

భువనగిరి,అక్టోబర్ 6(ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లోని శ్రీ వైష్ణవి,జూనియర్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో

ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల చైర్మన్ పడాల శ్రీనివాస్,ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి,మాట్లాడుతూ బాగ చదువుకొని,జీవితం లో ఉన్నత,లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని,అన్నారు. అదే విధంగా సామాజిక సేవ లో కూడా ముందుండి నిరుపేదలకు సహాయం అందించాలని కోరారు. అలాగే కళాశాల డైరెక్టర్ గడ్డం సోమ్ చంద్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టంపడి చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని కళాశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ మధిర,మల్లేశం మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుండి,యాదాద్రి జిల్లా లోనే కాకుండ రాష్ట్ర స్థాయి లో,జే.ఈ,ఈ,ఈ,నీట్ మరియు ఐపీ,ఈ లో తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని మా కళాశాల కు ఏది సాటి రాదని అన్నారు. అలాగే విద్యార్థులు బాగ చదువుకొని పెద్ద పెద్ద ఉన్నతమైన,ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల కు వారి తల్లి దండ్రులకు పట్టణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దసరా కానుకగా డిఏ,పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

– బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్

మిర్యాలగూడ, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):

ప్రజా ప్రభుత్వం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావల్సిన డిఏ బకాయిలు, ఐదు పెండింగ్ లో ఉన్న మెడికల్,వార్షిక ఇంక్రిమెంట్,ఇతర పెండింగ్ బిల్లులు అన్నింటినీ మంజూరు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరత్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సంఘ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగులను చిన్నచూపు చూసిందని వారికి రావల్సిన డిఏ,ఇతర బకాయిలు పెండింగ్ లో పెట్టిందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంపై ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకున్నారని రానున్న దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని బకాయి డిఏ లు,ఇతర పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వంగా పేరుగడించాలని ఆకాంక్షించారు. ఈ విషయమై సీఎం ఒకటి,రెండు రోజుల్లో మంత్రిమండలిలో చర్చించి ప్రకటించాలని కోరారు. ఆర్థిక పరిస్థితి ప్రభుత్వానికి సహకరించని విధంగా వున్న విషయం తెలిసినప్పటికిని ఉద్యోగులు రెండున్నర ఏండ్లుగా ఓపిక పడుతున్న నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరికీ ఎన్ని సమస్యలు పరిష్కరిస్తున్న సీఎం ఉద్యోగుల విషయంలోనూ సానుకూల దృక్పథంతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ మేరకు పెంపుదల విషయమై ప్రభుత్వం నుంచి

ప్రకటన వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీను నాయక్, రమేష్,వెంకన్న,మోతిలాల్, మక్లా,సైదా నాయక్, జంలా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కట్టిన శ్రీరామ్ సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వల్లనే ఆలేరు కు గోదావరి జలాలు: ఇంకా నరేష్

రాజపేట, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వల్లనే ఆలేరు నియోజకవర్గం గోదావరి నీళ్లు వస్తున్నాయని యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షులు ఇంజ నరేష్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గోదావరి జలాలు పొట్టి మరి వాగు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు ఒక కళ అని కెసిఆర్ హయాంలో తాగునీరు కు సాగునీరు కు ఏనాడు నోచుకోలేదని కాంగ్రెస్ హయాంలో ఆలేరు నియోజకవర్గం శ్రీరామ్ సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుండి గంధ మల్ల కు తపాస్ పల్లి ప్రాజెక్ట్ కు గోదావరి జలాలు వస్తున్నాయని యాదగిరిగుట్ట రాజాపేట ఆలేరు మండలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు. చెరువులు కుంటలు నీటితో కళకళలాడుతున్నాయ అన్నారు. నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలం సస్యశ్యామలం అవుతున్నాయని, ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రమ ఫలితంగానే ఆలేరు నియోజకవర్గానికి తాగునీరు సాగు నీరు వస్తున్నాయని కుంటలు ,చెరువులు గోదావరి జనాలతో కళకళలాడుతున్నాయ ని ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఇంజ నరేష్ అన్నారు కావాలనే బూడిద బిక్షమయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నెమల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్, ఓబీసీ అధ్యక్షులు బొంతు సుధాకర్, కళ్లెం పాడు ,ఇంజ శ్రీరాములు, బైర పాండు, యూత్ కాంగ్రెస్ కాల్వ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఇంజ రాజు శాగ నవీన్,ఇంజ చీంటు, ఇంజ బబ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు

రుణమాఫీ పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి

సిపిఎం నేత సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 06, (ప్రజాజ్యోతి) :

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి ఆదుకోవాలని సిపిఎం సీనియర్

నేత సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామంలో ఆదివారం 17వ మహాసభలు నిర్వహించారు. సందర్భంగా సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులర్పించారు. గ్రామ శాఖ కార్యదర్శి రాచకొండ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తున్నామని చెప్పి రైతు భరోసా డబ్బులు ఇప్పటి వరకు చెల్లించలేక పోయిందని విమర్శించారు. అనంతరం నూతన గ్రామ కార్యదర్శిగా ఉడుతగాలయ్య, సహాయ కార్యదర్శిగా గూడూరు లక్ష్మారెడ్డి, సమావేశంలో జిల్లా నాయకుడు బండ శ్రీశైలం, గుంటోజు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, దోనూరు బుచ్చిరెడ్డి, మారగోని బిక్షం,ఆర్ వెంకటేష్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో స్పెషల్ డ్రైవ్ బిజెపి సభ్యత్వ నమోదు

రాజపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

రాజపేట మండలంలో ఆదివారం బిజెపి సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మండలంలోని బొందుగుల, రాజాపేట, కుర్రారం, బూరుగుపల్లి, పారుపల్లి, సోమారం గ్రామాలలో నిర్వహించారు. దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో

బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, దాచేపల్లి శ్రీనివాసులు, మేకల రమేష్, బడుగు జహంగీర్, చలమల్లపల్లి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, నరేష్, వెంకటేష్, రవి, హర్షవర్ధన్ రెడ్డి, శీలం పాపిరెడ్డి, రాజ్యం నగేష్, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాల త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారి దర్శనం

రాజపేట, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)

రాజపేట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ కూడలి సమీపంలో కొలువుదీరిన దేవిశ్రీ నవరాత్రి ఉత్సవాల అమ్మవారు బాలా త్రిపుర

సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రేగు సిద్ధులు, అనిత దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలో పలుచోట్ల నవరాత్రి ఉత్సవాల అమ్మవారికి విశేష పూజలు జరిగాయి.

మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా బోణీ

మహిళల టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా బోణీ కొట్టింది. దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత్.. 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బౌలింగ్‌లో సత్తా చాటి పాక్‌ను స్వల్ప స్కోర్‌కు పరిమితం చేసిన హర్మన్ సేన.. ఆ తర్వాత పిచ్ తగ్గట్లు బ్యాటింగ్ చేసి విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 105 పరుగులే చేసింది. నిదా దార్(34 బంతుల్లో ఫోర్‌తో 28) టాప్ స్కోరర్లుగా నిలవగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో తెలుగు తేజం అరుంధతి రెడ్డి(3/19) మూడు వికెట్లతో సత్తా చాటగా.. రేణుక సింగ్, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. శ్రేయాంక పాటిల్‌కు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 108 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన(7) విఫలమైనా.. షెఫాలీ వర్మ(35 బంతుల్లో 3 ఫోర్లతో 32), జెమీమా రోడ్రిగ్స్(28 బంతుల్లో 23), హర్మన్‌ప్రీత్ కౌర్(24 బంతుల్లో ఫోర్‌తో 29) ఆచితూచి ఆడి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ గాయంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. రిచా ఘోష్(0) గోల్డెన్ డకౌట్ అయింది.

దేశానికి మూలపురుషులు, ఆదిహిందువులు దళితులే

*** అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో : దళితులు అంటే ఆది హిందువులని,ఈ దేశానికి మూలపురుషులుగా హిందూ ధర్మ రక్షకులుగా వ్యవహరిస్తూ రామాయణాన్ని వాల్మీకి, భగవద్గీతకు సమానమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ దేశ ప్రజలందరికి ఆదర్శమఅని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్సి మోర్చా అధ్యక్షులు శివప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళిత మేధావుల రౌండ్ టేబుల్ సమా వేశానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందన్నారు. అలాంటి మహనీయుని చరిత్ర మాసిపోకూడదని అంబేద్కర్ గడిపిన ప్రదేశాలు అన్ని పుణ్యక్షేత్రాలుగా పంచాతిర్థల పేరుతో అంబేద్కర్ పేరును ప్రపంచంలో మరింతగా పేరు తెచ్చే విదంగా ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి నరేంద్రమోదీ అని అన్నారు. ఢిల్లీలో ఆ మహనీయుని పేరు మీద 2 ఎకరాలలో 100 కోట్లతో గొప్ప స్మారక భవనాన్ని కూడా నిర్మించడం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ దేశానికి ప్రథమ పౌరునిగా గౌరవించే రాష్ట్రపతి స్థానాన్ని ఒక దళితుడు

రాంనాథ్ కోవిద్ కి, ఎస్టి మహిళకు ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అన్నారు. కానీ నేటి సమాజంలో దళితులను కేవలం ఒక ఓటు బ్యాంకుగా చూస్తూ, ఆట వస్తువులుగా ఆడుకొని వదిలేస్తున్న రాజకీయ పార్టీలను మనం చూస్తున్నామన్నారు. ఈ దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని మనకు ప్రసాదిస్తే ఆ రాజ్యాంగం గౌరవం లేకుండా పార్లమెంట్ పైన దాడి చేసినోనికి వత్తాసు పలుకుతూ రాజ్యాంగాన్ని అవహేళన చేసే విదంగా, అంబేద్కర్ ని అపహాస్యం చేసే విదంగా కొన్ని విద్రోహ శక్తులు మనలో ఒకరిగా ఉంటు,ఈ దేశం తిండి తింటూ మన తల్లి భారత దేశన్ని విచ్చిన్నం చేయాలనే కుట్రలు చాలానే జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ అని 10 ఏళ్ళు దళితులను అన్యాయం చేసారన్నారు. కాంగ్రెస్ పార్టీకి దళితులు అంటే ముందు నుండి చిన్న చూపే అన్నారు ఆనాడు అంబేద్కర్ ని ఓడగొట్టొందే కాంగ్రెస్ అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 6 గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో తెలంగాణాలో అధికారంలోకి రావడం జరిగిందని చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరు మీద దళితులను పచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పేరు మీద దళితులకు 12 లక్షలు ఏమైనాయని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జాగా ఉంటే 6 లక్షల ఊసే లేదన్నారు ఇండ్లు లేని దళితన్నలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు అని అన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ తో పాటు మరో మూడు కార్పొరేషన్ ఏర్పాటు అని సంవత్సరానికి 700 కోట్లు అని యావత్ దళిత సమా జాన్ని మోసం చేసిందన్నారు. మేధావులు అందరు దేశఐ క్యతలో, అభివృద్ధిలో, మన హిందూ ధర్మ రక్షకులుగా నిలప డాలని జాతిని చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఎడ్ల బాలకృ ష్ణ, సాయినాథ్, కిరణ్, సాయినాథ్, బట్టు రాఘవేంద్ర, మేధా వులు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సాటాపూర్ లో నూతన గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజాజ్యోతి): ఆదివారం రోజున సాటాపూర్ గ్రామ ప్రజలు మరియు ఇంతకు ముందు గ్రామ కమిటీ సభ్యుల సమక్షంలో నూతన గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక కావడం జరిగింది.అధ్యక్షుడిగా కంఠం గంగారాం,ఉపాధ్యక్షుడిగా బైండ్ల నగేష్, మరియు కమిటీ సభ్యులుగా గంగా గౌడ్, సంతోష్, సాయిలు, ప్రేమ్ కుమార్,గంగారాం, శంకర్, శివరామ్, అబ్బయ్య, సాయి, నారాయణ, చిన్నులు, గ్రామ సలహాదారులుగా గంగాధర్ గౌడ్, నందకుమార్, లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుర్మా సాయిలు, నితిన్, భూమేష్,మధు, శ్రీకాంత్ గంగాధర్, రాజు ప్రసాద్, సాయిలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా బీజేపి సభ్యత్వ నమోదు

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 :- బోధన్ పట్టణంలోని 72,79 ఎల్బీనగర్,తట్టికోట్ పోలింగ్ కేంద్రాలలో ఇంటింటికి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్ ప్రారంభించారు. అన్ని వార్డులలోని నాయకులు, కార్యకర్తలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపి ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పసులేటి గోపికిషన్, శేఖర్,మారుతి,బొడ్డు సురేష్,రాకేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మంజీరలో ఇసుక డోజర్ ను పట్టుకున్న తహశీల్దార్



బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 :- సాలూర మండల సరిహద్దులో గల మంజీరాలో రాత్రి వేళల్లో అక్రమంగా త్రవ్వుతున్న ఇసుక డోజర్ ను తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో తహశీల్దార్ శశి భూషణ్,గిర్దావర్ ఆనంద్ సహకారంతో పట్టుకొని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్ రెడ్డి నియామకం

బిక్కనూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బిక్కనూరు మండలం రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన మద్ది చంద్రకాంత్ రెడ్డిని ప్రభుత్వం నేడు నియమించింది. చైర్మన్ పరిధిలో చంద్రకాంత్ రెడ్డి ఐదు సంవత్సరాలు ఉండనున్నారు. అనంత రం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రంథాలయలలో ఇలాంటి ఇబ్బందు లు లేకుండా చూస్తామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థు లకు అన్ని ఏర్పాట్లు చేస్తామని ఆయన తెలిపారు.

దుర్గామాత తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

భిక్కనూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గల దుర్గామాత ను గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ వడ్ల బ్రహ్మచారి వారి కుటుంబ సభ్యులు అమ్మవారి తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని ఆయన కోరారు. అమ్మవారికి పూజలు చేసే మొక్కలు తీర్చుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పూజల అనంతరం మహిళలు అమ్మవారికిఓడిబియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు జై భవాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

దసరా,బతుకమ్మ పండుగలకు డిజెను అనుమతించాలి



సిపి ని కలిసిన మానాల మోహన్ రెడ్డి

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:దసరా, బతుకమ్మ పండుగలకు డిజె ను అనుమతించాలని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆదివారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ను కలిసి విన్నవించారు. జిల్లా డీజే అసోసియేషన్ సభ్యులు, హోటల్ యజనులు, వ్యాపారస్తులు కలిసి దసరా, బతుకమ్మ పండుగ రోజున పోలీసులు డీజే కు అనుమతి ఇవ్వడం లేదని,వ్యాపారస్తులకు 10 గంటలకే దుకాణాలు బంద్ చేయడంతో కష్టంగా ఉందని కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని కోరగా మహేష్ కుమార్ గౌడ్ ని కోరారు. వెంటనే మహేష్ కుమార్ గౌడ్ సిపి కి ఫోన్ చేసి వారి సమస్యను విన్నవించారు. ఆదివారం డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సిపి కల్మేశ్వర్ ని కలిసి బతుకమ్మ, దసరా పండుగ రోజున ప్రజల సంతోషం మేరకు, డిజే యాజమానుల జీవన ఆధారం డీజే లు నడపడం కావున వారి అవసరం కొరకు తక్కువ సౌండ్ తో పండుగలకు డీజే కు అనుమతి ఇవ్వాలని కోరారు. అదేవిధంగా దసరా, బతుకమ్మ పండుగలు అయిపోయే వరకు వ్యాపారస్తులకు సమయం పెంచాలని కోరారు.

వీటిపైన సిపి సానుకూలంగా స్పందించారని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. సీపి కలిసిన వారిలో మానాల మోహన్ రెడ్డి తో పాటు కార్పొరేటర్ ఖుద్దూస్, నిజామాబాద్ జిల్లా డీజీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కుల బహిష్కరణకు ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: మోస్రా గ్రామానికి చెందిన పలువురు గౌడ కులస్తులు కుల బహిష్కరణ కు ప్రోత్సహిస్తున్నారని, పంజాల మల్లికార్జున గౌడ్, బొజ్జ శేఖర్ గౌడ్, బొజ్జ బాలరాజు గౌడ్, ఏ రాజేశ్వర్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, పంజాల మహేష్ గౌడ్ అన్నారు. గౌడ కులస్తుల సంబంధించిన కల్లు దుకాణాలలో తాము ఉండవద్దంటున్నారని అదివారం బోధన్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు మోస్రా గౌడ కులస్తులు వ్యక్తిగతంగా కక్ష గట్టారని గత 50, 60 సంవత్సరాలుగా మా తాతలు, తండ్రులు, మొము పుట్టి పెరిగినటువంటి మోస్రా గ్రామానికి చెందిన గౌడ కుల సంఘ సభ్యులలో మొత్తం 76 కుటుంబాలలో నుండే ట్యాపర్, నాన్ ట్యాపర్ గా విభజించి ప్రతి యేటా కల్లు మామూల నడుపుచున్నామని, గత 2 సంవత్సరాలుగా కుల సంఘంలో కొత్తగా ఏర్పడినటువంటి కుల పెద్దలు కొందరు మునుపెన్నడు లేని విధంగా వారికి వారే నచ్చిన నియమనిబంధనలు పెట్టుకుంటు, మిగితా గౌడ కుటుంబాలలో, గౌడ సంఘంలో వారు తీసుకునే నిర్ణయాల వలన, అందరిని ఇబ్బందులకు గురి చేస్తు, బొతిక పరమై దాడులకు దిగుతు, మిగిత సభ్యులందరిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరా కాలంగా వారు తీసుకునే నిర్ణయాలపట్ల తప్పని వారించినందుకు 12 కుటుంబ సభ్యుల పైన వ్యక్తిగతంగా కక్ష గట్టారు అని, బ్రతుకు దెరువు కోసం నిజామాబాద్, పరిసర గ్రామమల్లో పనిచేసుకుంటున్నామన్నారు. గ్రామంలో జరిగే గౌడ కుల సంఘంలో జరిగేటువంటి ప్రతి మంచి చెడు వెళ్తున్న మా పై వ్యక్తిగతంగా కక్షతో దుర్భాషలాడుతు, బెదిరింపు చర్యలకు పాల్పడుతు, కేసులు చేయిస్తామని, బెదిరిస్తు, భయభ్రాంతులకు గురి చేస్తు బ్రతుకు దెరువు కోసం ఎక్కడికి వెళ్లకుండా గ్రామంలోనే ఉండి హుకుం జారీ చేస్తూ కుల బహిష్కరణ కు ప్రోత్సాహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.



సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహాసభలు

బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 :- సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆద్వర్యంలో సీపీఎం మహాసభలు పట్టణంలోని రాకాసిపెట్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన మహాసభలో జిల్లాకార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిర్మాణంలో భాగంగా దేశవ్యాప్తంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు మహాసభల్ని నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగానే బోధన్ పట్టణంలో మహాసభలు నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామాలలో, పట్టణాలలో శాఖా మహాసభలు జరిగాయని ఈనెల19వ తేదీన బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ ఏరియా రెండవ మహాసభను నిర్వహించటం జరుగుతుందన్నారు.ఇట్టి మహాసభకు పార్టీ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలు జయప్రదం చేయాలని కొరారు.అదేవిధంగా బోధన్ పట్టణంలోని నిజాం సుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వము ప్రారంభిస్తామని చెప్పి గత ఎనిమిది నెలలు గడుస్తూ న్నప్పటికీ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి ఎలాంటి ఏర్పాట్లు చేసినట్లు కనిపించడం లేదన్నారు.యంత్రాలను రిపేర్,రైతులకు చెరుకు పంటలు పండించడానికి ప్రచారం,చెరుకు పెట్టేటట్లు రైతులతో మాట్లాడాల్సి ఉండగా ఇవన్నీ ఏమి చేసినట్లు కన్పించడం లేదన్నారు.ఇప్పటికే అనేకమంది కార్మికులు మరణించడం జరిగింది. కార్మికులకు 2015నుంచి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని,ఫ్యాక్టరీ నీ వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

లేని పక్షంలోరాబోయే కాలంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ప్రారంభించడానికి కార్మికుల సమస్యలు రైతుల సమస్యల పైన పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బోధన అసెంబ్లీ ఏరియా కమిటీ కార్యదర్శి ఏషాల గంగాధర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుj.శంకర్ గౌడ్,సిపిఎం పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి సీనియర్ నాయకులు మటపతి గంగాధరప్ప,జంగం గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి గౌడ సంఘంఆర్థిక సాయం

టేకుమట్లఅక్టోబర్ 06 ప్రజాజ్యోతిన్యూస్ మండలంలోని వెంకట్రావ్ పల్లిగ్రామానికిచెందినగీతా కార్మికుడు పొన్నంమల్లయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా, ఆదివారంజరిగిన దశదినకర్మకార్యక్రమం సందర్భంగా, టేకుమట్ల మండల గౌడసంక్షేమసంఘం ఆధ్వర్యంలోతలో కొంతజమచేసుకొని, పదివేలరూపాయల ఆర్థికసాయంవారి కుటుంబానికి అందజేసి మేము ఉన్నామనిభరోసా కల్పించారు. గౌడ సంక్షేమసంఘంగౌరవ అధ్యక్షుడు నేరెళ్లరామకృష్ణగౌడ్ మండలంలోనిగౌడ కులస్తులను అంత ఏకంచేస్తూ,గౌడ కులంలోఎవరుమృతి చెందినగౌడలనుండి తలో కొంతజమచేసి మృతుల కుటుంబాలకు అందిస్తూ.గౌడుల ఐక్యతకు తోడ్పడుతున్నారు... ఇప్పటికే ఇంటికిపెద్ద దిక్కు కోల్పోయిన మూడుమృతుల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతని అందించి.ఆకుటుంబాలకు బాసటగానిలిచారు. ఇలావాట్సాప్ గ్రూపు వేదికగామండలంలో ని గౌడకుల స్తులందరు ఏకమైఆపదలోఉన్న గౌడసోదరులకు ఆపదలో అండగా ఉంటూసాయంచేస్తూ ముందుకు సాగుతున్నారు. మండలగౌడ నాయకులుకాకుండా ఇతరఇతర ప్రాంతాలకుచెందిన గౌడఅధికారులుకూడా ఆర్థికసాయం అందిస్తున్నారు. అందులోభాగంగానే చిట్యాలసిఐగన్మెన్ పులఅశోక్ గౌడ్ మృతుడికుటుంబానికి 1500 ఆర్థికసాయం అందించిమానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘంనాయకులు గుర్రంశీను.రామకృష్ణ గౌడ్, పులిఅశోక్ గౌడ్, పెసరురాజేష్ గౌడ్, కోటగిరిసతీష్ గౌడ్, నేరెళ్లసునీల్ గౌడ్, గవాస్కర్ గౌడ్, పొన్నం చంద్రయ్య, కుమార్ గౌడ్,హరికృష్ణగౌడ్, సంతోష్.రాజు,నేరెళ్ల శ్రీనివాసుబలయ్య, బండిశీను,నరేష్, సురేష్,కిరన్,మొగిలి, సదయ్య, దేవేందరు.తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీస్సులు అందరికీ ఉండాలి

బిక్కనూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో గల మార్కండేయ మందిరంలో ప్రతిష్టించిన దుర్గామాతను సీనియర్ రిపోర్టర్ బాల్ ప్రకాశ్ దర్శించుకున్నారు. దుర్గామాతతల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని బిక్కనూర్ మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. పూజల అనంతరం మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

బిక్కనూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) జిల్లా గ్రంథాల చైర్మన్ గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని బస్వాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఆయన్ని కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. గ్రంథాలయ సేవల సమన్వయపరుస్తూ జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో భిక్కనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, నాయకులు గోలకొండ ఎల్లం, మామిడి చందు, తుడుము జీవన్, రామగల బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానం

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 06 : బోధన్ ప్రభుత్వ మైనారిటీ ఐటిఐ కళాశాలలో విద్యను అభ్యసించేందుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శాంతారామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అడ్మిషన్ల 6వ విడతలో భాగంగా వాక్ ఇన్ అడ్మిషన్స్ నందు ఆన్లైన్ లో అప్లైచేసుకోవాలని ఆయన సూచించారు. అక్టోబర్ 5నుండి 9వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు 14 సంవత్సరాలు వయసు పైబడి 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకుని కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం

జనగామ జిల్లా అక్టోబర్ 06(ప్రజాజ్యోతి): నర్మెట్ట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రంగు మురళి ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి సభ్యత్వ కన్వీనర్ ధారావత్ రాజు నాయక్ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగు మురళి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అనిచ్చిత రాజకీయ పరిస్థితులు నెలకొన్నవేళ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రైతుల కళ్ళలో ఆనందం నింపడానికి గాను పీఎం కిసాన్ నిధులు నింపడానికి దేశంలో 18 వ విడత రైతుల ఖాతాల్లో 20వేల కోట్ల రూపాయలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా డైరెక్ట్ బెనిఫిట్ (డిబిటీ) ద్వారా వేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్. మండల దళిత మోర్చా అధ్యక్షుడు బుచ్చల కొమురెల్లి .మండల సభ్యత కన్వీనర్ సొక్కెం అనిల్ కుమార్ , ఉపాధ్యక్షుడు కొన్నే రాజు. జహంగీర్, మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు, బూతు అధ్యక్షులు గాల్ రెడ్డి. నారాయణరెడ్డి. ప్రభాకర్ .నాగేష్. గోపాల చారి . శివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన...

సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.....

పెద్ద శంకరంపేట్ ప్రజాజ్యోతి; ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సైతం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేటలో చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు.. తెలంగాణ అభివృద్ధికి సైతం కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు.. సభ్యత్వ నమోదుకు యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జి లక్ష్మీ నరసయ్య.. నారాయణఖేడ్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి రవిశంకర్ .. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ రజినీకాంత్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్.. శ్రవణ్ కుమార్ సుభాష్ జాడు రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు.....

ప్రభుత్వ భూములను కాపాడాలె

- ప్రభుత్వ భూమిలో రోడ్లు వేసిన
- వెంచర్ యజమానులపై చర్యలు తీసుకోవాలి
- సిపిఐ నాయకుల డిమాండ్..

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి గణపతి. ఆదివారం నారాయణఖేడ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ, నారాయణ నియోజకవర్గంలోని నాగల్ గిద్ద మండలంలో ప్రభుత్వ భూములలో నుండి హరితవనం ప్రైవేట్ వెంచర్ వాళ్ళు రోడ్డు వేసుకుని దర్జాగా వ్యవసాయ భూములను గుంటలు చొప్పున అక్రమ దారిలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారని పేరుకున్నారు. ఇందుకు సంబంధించి రైతులు, పలువురు, ప్రభుత్వ అధికారుల దృష్టికి ఇటీ విషయాన్ని తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారలకు ప్రభుత్వ అధికారులు వంతపారుతున్నట్టు ఆరోపనులు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధించి అధికారులు స్పందించి హరితవనం ప్రైవేట్ వెంచర్ ఓనర్ పై తగిన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని వారు అంటున్నారు. కార్యక్రమంలో అశోక్,సతీష్,రాము సంజీవ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

జహీరాబాద్, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండల కేంద్ర ఝరాసంగం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో విజయ దశమిని పురస్కరించుకొని దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి మూడవ రోజు అన్నపూర్ణ దేవిగా దర్శన మిచ్చారు. అమ్మ వారికి నిత్య పూజలతో పాటు అభిషేకం అలంకరణ లలిత హోమం మహా మంగళ హారతి పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచరణాల మధ్య పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పూజల అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు మహిళలు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని బహిరంగంగా ఉరి తీయాలి

- ఖేడ్ కురుమ అధ్యక్షులు ప్రభాకర్
- నిందితున్ని శిక్షించి బాధితులకు న్యాయం చేయాలి
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్: కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనను కురుమ సంఘం అధ్యక్షులు జిఎస్ ప్రభాకర్ కురుమ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువన్నపేట గ్రామంలోని సామాజికంగా అభివృద్ధికి నోచుకోని కురుమ కులం గొర్ల కాపార్ల సామాజిక వర్గానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న, నీరు పేద కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై షరీఫ్ అనే వ్యక్తి(20) అత్యాచారానికి పాల్పడటం మానవత్వం మంటగలిపే సంఘటన అని, నిందితున్ని తక్షణమే ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఎంత కఠిన చట్టాలు తీసుకొచ్చినా, ఇలాంటి మానవ మృగాలు ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి మానవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలని అన్నారు.

సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు సక్రమంగా నిర్వర్తించని వైద్యురాలు

- ఇలాంటి వైద్యురాలు మాకు వద్దు బాబోయ్ అంటూ గ్రామస్థులు
- విధుల్లో డాక్టర్ ఉండదు రేజిస్టర్లో మాత్రం సంతకం ఉంటుంది
- హాస్పిటల్ సిబ్బందిపై వైద్యురాలుకు బదులుగా ఆమె తల్లి పెత్తనం
- రోజు పేషంట్ గదిలో పేషంట్లకు బదులు డాక్టర్ విశ్రాంతి
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైద్యురాలు ప్రతిభ
- వైద్యురాలు ప్రతిభ వైఖరిపై పట్టించుకోని అధికారులు, పొంతన లేని సమాధానం
- ఎన్ని సార్లు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తూతు... మంత్రంగ వ్యవహారం

సిర్గాపూర్ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్(వైద్యురాలు) ప్రతిభ నిర్వాకం అంతా ఇంతా కాదు ఏకంగా వీధుల్లో లేకపోయినా సంతకం పేట్టి వెళ్ళిపోతున్నా వైద్యురాలు. వివరాల్లోకెళ్తే ఆసుపత్రి వైద్యురాలు (డాక్టర్) ప్రతిభ విధులు అంటేనే నిర్లక్ష్యం. శనివారం నాడు డాక్టర్ ప్రతిభ రేజిస్టర్లో సంతకం ఉంది కానీ ఆమే మాత్రం విధుల్లో లేదు విధుల్లో ఉండాల్సిన మెడికల్ ఆఫీసర్ (వైద్యురాలు) ప్రతిభ మాత్రం ఆసుపత్రిలో లేదు. సిబ్బందిని అడగగా మేడం పొద్దున వెళ్లారు అనే సమాధానమం. పోనీ పై అధికారులకు, సిబ్బందికి ఎవరికైనా లివ్ లెటర్ ఇచ్చారా అంటే అదికూడా లేదు. కానీ డాక్టర్ నిర్వాకం ఏంటిదంటే విధుల్లో రాకుండానే ముందస్తుగా ముందు రోజు అడ్వాన్సా హాజరెసుకొని రిపోర్ట్ నమోదు చేసి ఇంటికి వెళ్తుంది. ఎవరైనా రోగులు ప్రశ్నిస్తే ఇప్పుడే ఇంటికి వెళ్లాను అని పొంతనలే మాటలు చెబుతుంది. ఏదైనా పేషంట్లు డాక్టర్ సలహా కొరకు సంప్రదిస్తే అదికూడా డాక్టర్ అమ్మగారు జోక్యం చేసుకుంటారు. ఒక వేళ విధుల్లో డాక్టర్ ఉంటే ఆమెకు బదులు ఆమే తల్లి పెత్తనం ఏంటి...? ఆమెకు ఆసుపత్రిలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏంది...? పేషంట్లకు కేటాయించి గదిలో పేషంట్లకు బదులుగా డాక్టర్ విశ్రాంతి. ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగిన పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోతుంది. పై అధికారులు అండదండలతో రెచ్చి పోతున్న డాక్టర్ ప్రతిభ. మండల కేంద్రంలో కావడంతో ఈ ఆసుపత్రికి చుట్టుపక్కల 15 గ్రామ పంచాయతీలు, 20 తండాలా ప్రజలు నిండు గర్భిణీలు రోగులు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది అని ప్రజలు తెలుపుతున్నారు. బీద పరిస్థితి ఉన్న ప్రజలే ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తారు. డబ్బున్న వాళ్ళు ప్రైవేట్ ఆసుపత్రికెళ్తారు, వెళ్లి రోగాన్ని తగ్గించుకుంటారు. మరి బీధవాళ్ళ పరిస్థితి ఏంటి..? అలాంటి పరిస్థితి ఉన్న ప్రజలకు వైద్యం అందించకుండా న్యాయం చేయకుంటే ఇంకెవరికి న్యాయం చేస్తారు..? మేము ఎక్కడికి వెళ్లాలంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలి పనితీరును మార్చాలని లేదా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సక్రమంగా వైద్యురాలు రాకపోవడంతో ఎలాంటి వైద్యాన్ని చేసుకోలేకపోతున్నాం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి డాక్టర్ మాకు వద్దు అంటూ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైన పై అధికారులు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రతిభ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఇంచార్జా డిడిఓ హరిణి నెల కిందట బాధ్యతలు చేపట్టిన ఇప్పటి ఒకసారైనా ఆసుపత్రికి సందర్శించిన వైనం లేదు. ఇది సిర్గాపూర్ ఆసుపత్రి పట్ల డాక్టర్, అధికారుల నిర్వాకం . ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చెయ్యాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

కె.ప్రసాద్ రెడ్డి సేవలు అభినందనీయం

- కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబర్ 06(ప్రజా జ్యోతి న్యూస్) పిచార్యగడి తాండా కోహిర్ మండలం పరిధిలోని పలు గ్రామాల్లో కె. ప్రసాద్ రెడ్డి వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం పిచర్యాగడి తాండా లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు శిలాఫలకాన్ని మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరైన టెంకాయ కోట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టి పెరిగిన ప్రాంతానికి స్వంతంగా సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం స్ఫూర్తిదాయకమని, ప్రశంశ నియమని అన్నారు. సమజంలో మనం చేసే సేవాకార్యక్రమాల వల్లనే తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పిచర్యగాడి తాండా రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తా అని, గ్రామంలో వక్ఫ్ భూముల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వేళ్ళి సమస్యను పరిష్కారిస్తాం అని అన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్,యేసు, కాంగ్రెస్ నేత ప్రసాద్ రెడ్డి, మొగుడంపల్లి మండల అధ్యక్షులు మక్షుద్, ఉగ్గేల్లి రాములు, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, మాజీ ఎంపీపీ షౌకత్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ షాకీర్ అలీ, ఐఎన్ టీయుసీ ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మోసిన్, కోహీర్ టౌన్ ప్రెసిడెంట్ శంషీర్ అలీ, ముర్జల్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజేమ్మిల్, సురేష్, లాజర్, షాంసన్, తాండ నాయకులు మంగు, నర్సింగ్, విజేందర్, మేఘునాథ్, సూసైటీ డైరెక్టర్ లస్కార్ నాయక్, మాజీ షేవ్వ, రవి, రాథోడ్ సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచిది

- డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల మనిషికి ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని తహసీల్దార్ గ్రౌండ్ లో ఆదివారం కిష్టారెడ్డి ట్రస్ట్ నిర్వహించిన నారాయణఖేడ్ ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనంతరం వారు బ్యాట్ ని తీసుకొని రెండు బంతులు ఆడి ఈ టోర్నమెంట్ నీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలను సహజమని, గెలిచిన ఓడిన బాధపడకూడదు అని అన్నారు, ఓటమి గెలుపు నాంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ శంకర్ సెట్, రాజేష్, హనుమాండ్లు, వివేకానంద, సద్దాం, రామకృష్ణ, నర్సింలు,మాజిద్ కౌన్సిలర్లు, మరియు జూలా నాయక్, మాజీ ఎంపీపీ, నారాయణ జాదవ్, పండరినాథ్ మాజీ ఎంపీటీసీ, ఆరిఫ్, దీపక్ రెడ్డి యువ నాయకులు,సిద్ధ రెడ్డి , ఆకాష్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి, పవన్, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- నేటికీ రెండు దశాబ్దాలు
- ఆనందంతో ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్(ప్రజాజ్యోతి): ఓకే పాఠశాలలో చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు.నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పరచుకుని పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.అనంతరం అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణ, పుల్లారావు, సుభద్ర, సంధ్యారాణి లను సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు స్వప్న, మాధవి, భూమమ్మ, అంజలి, రజిత, శ్రీలత, అరుణ, స్వప్న, యాదమ్మ,ఎల్లెందర్ శ్రావణ్, ప్రభాకర్, శ్రీనివాస్, రషీ రుద్దీన్,రమేష్,దశ్రు,రఘు నవీన్, నరేష్, మంగ్య,నవీన్ రెడ్డి, కుమార్,రాజు,శ్రవణ్ తదితరులు ఉన్నారు.

జైన విగ్రహాలను సందర్శించిన జైన మత పెద్దలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో పురాతన జైన విగ్రహాలను ఢిల్లీ కి చెందిన జైన మత పెద్దలు ఆదివారం సందర్శించారు. వేల్పుగొండ దేవతల గుట్ట పైన ఉన్న 23వ తీర్థంకుడు ఫార్శునర్ భగవాన్ విగ్రహాన్ని రెండు నెలల కిందట దొంగిలించారు. అల్లాదుర్గం సీఐ రేణుక టేక్మాల్ పోలీసుల సహకారంతో దొంగిలించిన విగ్రహాన్ని తిరిగి తెప్పించారు విషయం తెలుసుకున్న హైదరాబాద్ ఢిల్లీకి చెందిన జైన మత పెద్దలు మనోజ్ జైన్, ఆసిన్ జైన్ లు కుటుంబ సమేతంగా వచ్చారు. వారితోపాటు జోగిపేట వర్ధమాన్ జైన్ కృష్ణ ప్రసాద్ జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జోగినాథ్ టిఆర్ఎస్ జిల్లా నాయకుడు సుధాకర్ రెడ్డి తో కలిసి టేక్మాల్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న జైన విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం వేల్పుగొండ గ్రామాన్ని సందర్శించి విగ్రహ దొంగలించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడే ఉన్న రామ మందిర ఆలయం కొండపై ఉన్న భారీ ఏకశిలాపై చెక్కిన కాశీనాథుని విగ్రహాన్ని పరిశీలించారు. ఇలాంటి విగ్రహాలు మరో కొండపై కూడా ఉన్నాయని గ్రామస్తులు వారికి సూచించారు. జైన విగ్రహాలకు ఇక్కడే ఆలయం నిర్మించాలని గ్రామస్తులు కోరారు. పురాతన క్రీస్తు శకం 300 ఏళ్ల నాటి 23వ తీర్థకుడు శ్రీ వార్షినాత్ విగ్రహాలుగా నిర్ధారించారు విగ్రహాలకు ఆలయం లేదా మ్యూజియం గా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని గ్రామస్తులతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ దేశ్పాండే గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపం వద్ద అన్న ప్రసాద వితరణ

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6 మండల పరిధిలోని దేవులపల్లి లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతకు శ్రీ లలితా త్రిపుర సుందరిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు దుర్గ మాత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద ఆదివారం గ్రామానికి చెందిన కుర్మా కవిత కుమార్ లో మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మండపం వద్ద అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్6 కౌడపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు. భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగారావు ఆలయ కమిటీ మాజీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ఇతర సభ్యులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 6 దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు ఆదివారం మండల కేంద్రం లో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలన్నారు పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్ర గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా నాయకులు పొల నవీన్ సందీప్ కిషన్ బొంతప్ప రవి సాగర్ రమణ కుత్బోధిన్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆశీస్సులతో అంతా సుభిక్షం

కొల్చారం.... ఆదిశక్తి పరాశక్తి అయినటువంటి దుర్గా భవాని మాత ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలోని దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు .నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గ భవాని మాత లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కొల్చారం మండల కేంద్రంలోని దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమంలో పాల్గొని మాత కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. అమ్మవారికి నిర్వహించిన పూజలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక మంగళ హారతులు పట్టి కొలిచారు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదుగురు భక్తులు దుర్గామాత మాలధారణ ధరించారు కండువాలు ధరించి దీక్ష బునారు.

ఈ కార్యక్రమంలో పట్లూరి నర్సిం లు, జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్, జి రాజి రెడ్డి, పెద్దాపురం అశోక్, పెద్దాపురం రమేష్, బొజ్జ వెంకటరమ ణ, తమ్మలి సంతోష్, సిహెచ్ సంతోష్, ముత్యం రఘు, అశోక్ గౌడ్, పి శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ, రాజేందర్ గౌడ్, మాల ధారణ భక్తులు కృష్ణ గౌడ్, క్రాంతి కిరణ్ గౌడ్, దీక్షిత్ గౌడ్, వెంకట్, సాయి కృష్ణ గౌడ్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

క్రీడలతోనే ఆరోగ్య పరిరక్షణ

–క్రికెట్ పోటీలను ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి

తాండూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:
యువత చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని ఆర్ బి ఓ ఎల్ కంపెనీ

నిర్వాహకుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బయ్యని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పాత తాండూర్ ప్రాంతానికి చెందిన యువకులు తాలూకా స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులతో ప్రశంస పత్రాలు అందజేస్తామన్నారు. క్రీడలతో మానసికోల్లాసం, ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహద పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత తాండూర్ యువకులతో పాటు కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం

–సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

తాండూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :
తాండూర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేద్దామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ ప్రజాసంఘాల

నాయకులతో పాటు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19,20,తేదీలలో నిర్వహించే జిల్లా మహాసభలకు ముఖ్య అతిథితులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్, తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వేస్లీ, ఆర్.వెంకట్ రాములు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. ఈ మహాసభ లకు జిల్లాలోని కార్మికులు, రైతులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్మిక విభాగం జిల్లా నాయకుడు యు బుగ్గప్ప, కార్యకర్తలు జైపాల్, లాలప్ప, రమేష్, శేఖర్, రాములు, నరేష్,రాజు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

రౌడీ, సస్పెక్ట్ షీట్ కలిగిన వారికి కౌన్సిలింగ్

నవాబుపేట్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో

ఆదివారం రౌడీషీట్, సస్పెక్ట్ షీట్ కలిగిన వారికి మోమిన్పేట్ సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ కే అరుణ్ కుమార్ లు కలిసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఎటువంటి నేరారోపణలలో పాల్గొనకూడదని తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గొడవల జోలికి వెళ్లకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. వీరందరిపై ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిఘ ఉంటుంది అనే తెలిపారు. సత్ప్రవర్తనతో శాంతియుతంగా సమాజంలో ఉండాలన్నారు.

టాస్క్ ఫోర్స్ దాడిలో బయటపడ్డ నకిలీ బ్యాటరీ వాటర్, కల్తీ యాసీడ్

–వివరాలు తెలిపిన ఎస్ఐ కే అరుణ్ కుమార్

నవాబుపేట్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి) మనిషి కష్టపడకుండా సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో అక్రమాలకు పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలు.సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయిన వ్యక్తి టాస్క్ ఫోర్స్ పోలీసులు జరిపిన దాడిలో చట్టము చేతిలో చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలమడ గ్రామంలో చోటుచేసుకుంది. నవాబుపేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని మూలమాడ గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా ఓ ఇంట్లో అక్రమంగా బ్యాటరీ నకిలీ వాటర్ బాటిల్స్ ను తయారు చేస్తున్నారని పక్కా సమాచారంతో ఆదివారం టాస్క్ ఫోర్స్, పోలీసులు జరిపిన దాడిలో 180 కాటన్ ల నకిలీ బ్యాటరీ వాటర్, యాసిడ్ బాటిల్స్ కాటన్ లు పట్టుపడడం జరిగిందన్నారు. ఒక్క 180 కాటన్ లలో 50 కాటన్ ల యాసిడ్ బాటిల్స్, 134 కాటన్ల బ్యాటరీ వాటర్ బాటిల్స్ పట్టుపడటం జరిగిందన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో మూలమాడ గ్రామానికి చెందిన బంట్వారం భోజిరెడ్డి తన ఇంట్లో నకిలీ బ్యాటరీ డిజిటల్ వాటర్, యాసిడ్ ల ను తయారు చేస్తున్నారని సమాచారం ఉందని తెలిపారు. పక్క సమాచారం తోనే ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు, నవాబుపేట్ పోలీసులు వారి ఇంటి పై దాడులు జరిపి సుమారు 134 కాటన్ ల నకిలీ బ్యాటరీ డిస్టిల్ వాటర్ బాటిల్స్, 50 కాటన్ల యాసిడ్ బాటిల్స్ కాటన్ లను టీఎస్ 34 టీ 7010 నెంబర్ గల అశోక్ లిలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. ఈ నకిలీ బ్యాటరీ వాటర్ ను కాలీ బాటిల్స్ లో నింపి తాండూర్ తదితర ఆటోమొబైల్స్ దుకాణాలలో అధికంగా ఉండే చోట అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ పట్టుబడిన నకిలీ వాటర్ సుమారు 90 వేల విలువ కలిగి ఉంటుందని అన్నారు. అక్రమ బ్యాటరీ వాటర్ తయారు చేస్తున్న బంట్వారం భోజిరెడ్డి, వాహన యజమాని రవికిరణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. డబ్బులు సులభంగా సంపాదించాలని ఈ విధంగా ఎవరైనా అక్రమ వ్యాపారం చేస్తే ఎంతటి వారైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డుల ప్రదానోత్సవం

– పాల్గొన్న రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ మంచనపల్లి శ్రీనివాస్

పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):
తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ ఎనిమిదవ నేషనల్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేత వివిధ రంగాల్లో విశేషంగా కృషి చేసిన వారికి అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ మల్లేష్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ మంచనపల్లి శ్రీనివాస్ జిల్లా సెలక్షన్ కమిటీ మెంబర్ పోతిరెడ్డి పాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఎక్స్ డివిఎంసి మెంబర్ నక్క రమేష్ బాబుకు అంబేద్కర్ జాతీయ అవార్డు దోమ, ఎర్రవల్లి ప్రదీప్ జాతీయ అంబేద్కర్ నేషనల్ అవార్డు చేవెళ్ల, దౌల్తాబాద్ మండలం చిట్టి చెందుకు జాతీయ అంబేద్కర్ నేషనల్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అల్లా రాధాకృష్ణన్ మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం అదేవిధంగా అందరి విద్య కోసం ప్రతి ఒక్కరూ పాటుపడి చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా వారి యొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకుపోయి బహుజన రాజాధికారం కోసం పనిచేయాలని అందుకోసం మహనీయులు కలగనటువంటి సమసమాజ స్థాపన కోసం మీ వంతు పాత్ర

ఎప్పుడు ఉండాలని తెలియజేశారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హిందుకు సన్మానం

– చదువుకు పేదరికం అడ్డు కాదు

– దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్

చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):
చదువుకు పేదరికం అడ్డు కాదనే విషయాన్ని హిందు నిరూపించిందని

దళిత రత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హిందు కాళోజీ కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించడంతో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాయన్న ఇంటికి వెళ్లి హిందు, సాయన్నను శాలువతో సన్మానించి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ... చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబిబిఎస్ సీట్ సాదించడం గౌరవంగా ఉందని, పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందదడానికి నిదర్శనమన్నారు. సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని హిందు కు సూచించారు. తండ్రి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఎంబిబిఎస్ ఉచిత సీట్ సాధించిన హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హిందు స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ. 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్, రాకేష్, మధు, కోర్టు యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణ పనులు పర్యవేక్షించిన నగేష్ షట్కార్

కల్హేర్ 6 అక్టోబర్ ప్రజాజ్యోతి
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో అత్యంత పురాతన శ్రీరామ మందిరం నిర్మాణం ఉన్నది గత కొన్ని సంవత్సరాల నుంచి సరియైన నిర్వహణ లేక శిథిలమై కూలిపోవడం జరిగింది శ్రీరామ మందిరం నిర్మాణానికి ప్రముఖ స్వాతంత్ర కుటుంబ సభ్యులు పర్యవేక్షిస్తూ . శ్రీరామమందిర నిర్మాణ పనులను ఉమ్మడి మెదక్

సంగారెడ్డి జిల్లా మాజీ ప్రణాళికా సంఘం సభ్యుడు నగేష్ షెట్కార్ పరిశీలించారు. నిర్మాణ పనుల తీరును స్వయంగా చూడడం జరిగింది నిర్మాణ పనులను ప్రముఖ శిల్పి కి అడిగి తెలుసుకున్నారు పనులను తొందరగా ముగించి భక్తులకు సౌకర్యార్థం శ్రీరామచంద్రుని దర్శనం త్వరగా కలిగేటట్టు చేస్తామని తెలపడం జరిగింది . కౌన్సిలర్ వివేకానంద, మహేందర్, రాజేష్, మాణిక్ రావు పటేల్, చామకూర పాండు, కొండల్ రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో

భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ లోని కేవీర్ వెంచర్ మరియు బాచుపల్లి విలేజ్ లో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతషలతో ఉండాలని అమ్మవారిని కొరిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, పద్మ రావు, ఎన్. ఎమ్. సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, చందు గౌడ్, వీరేష్ గౌడ్, శంకర్ రెడ్డి, జి. అశోక్, గోంగూలా నవీన్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, సుబ్రమణ్యం, హరి వర్ధన్ రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

హంస వాహనంపై ఊరేగిన స్వామివారు

చేవెళ్ల అక్టోబర్ 06(ప్రజా జ్యోతి):
చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామివారు హంస వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో స్వామివారి దివ్య రూపాన్ని తిలకించి భక్తులు సేవలో తరించారు. స్వామి వాడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరినీ చల్లంగా చూడు స్వామి అంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు పాల్గొన్నారు.

వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ

కేశంపేట అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):
ఆది పరాశక్తి అయిన మైసమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కోరారు ఈ

కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ కట్ట మైసమ్మ తల్లి విగ్రహావిష్కరణలో పాల్గొనడం అదృష్టం అన్నారు కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో వనం కట్ట మైసమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టించడం అదృష్టంగా భావిస్తున్నామని వారు సంతోషం వ్యక్తం చేశారు అలాగే గ్రామ ప్రజలు పాడిపంటలతో పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో దేదీప్యమానంగా గ్రామమంతా వెలసిల్లాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కేశంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ యానం శ్రీధర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడి ఉండాలి

రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలి

అనాధ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య

ముషీరాబాద్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి) :
దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టమైన అదేశలు ఉన్నపటికీని సీఎం పెండింగ్ లో పెట్టడం చాలా బాధాకరం అని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్

ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం సంస్థ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మసనం ఇచ్చిన తీర్పును అనుసరించి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణను దేశంలోనే మొదట తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి, అవసరమనుకొంటే ఆర్డినేన్స్ తీసుకొచ్చి అమలు చేస్తామని అసెంబ్లీ నిండు సభలో హామీ ఇచ్చి తన దగ్గర ఉన్న విద్యా శాఖకు సంబంధించి డిఎస్సి ఫలితాలను సీఎం ఆగమేఘాల మీద ప్రకటించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 9న వారికీ ఆపాయింట్మెంట్ ఆర్డర్ ఇస్తానని చెప్పి అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. ఈ విషయంపై వారు ఈనెల 9న ఎమ్మార్పీఎస్ లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం బషీర్ బాగ్ డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు నల్ల జెండాలతో నిర్వహించబోయే నిరసన కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అనాధలు పూర్తి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. గతంలో రిజర్వేషన్ కోసం ఎమ్మార్పీఎస్ చేపట్టిన నిరసనకు మద్దతు తెలిపిన విషయం గుర్తు చేశారు. గతంలో అనాధల సమస్యలపై పెద్ద మొత్తంలో ఇందిరా పార్క్ తో పాటు అనేక చోట్ల మీటింగులు పెట్టి అనాధల సమస్యలు ప్రపంచానికి తెలియ జేసిన మొదటి వ్యక్తి మందకృష్ణ మాదిగ అని అన్నారు. అనాధలకు తల్లీ తండ్రిగా ఉండి ఆదుకొన్నాని అన్నారు. వర్గీకరణ అమలు పెండింగ్ లో పెడితే ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా అనాధలం అందరం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమలు చేస్తామని హెచ్చరించారు. ఇకపై సీఎంతో పాటు కేబినేట్ మంత్రులందరూ తక్షణమే స్పందించి వెంటనే కోర్ట్ ఆదేశాలను అమలు చేసి మాదిగలకు న్యాయం చేసి ఆదుకోవాలన్నారు.

ద్విచక్ర వాహనం తో డివైడర్ ను ఢీకొని వ్యక్తి మృతి

పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణంలో కొడంగల్ చౌరస్తా సమీపంలో శనివారం రాత్రి వ్యక్తి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా కుక్కలు అడ్డం రావడంతో తప్పించబోయి డివైడర్ ను ఢీకొని మరణించాడు. పరిగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరిగి మండలం, నరసయ్య గూడెం కు చెందిన ప్యాట రమేష్ (32) శనివారం రాత్రి 11 గంటల సమయం లో ద్విచక్ర వాహనంపై తన ఊరికి వెళ్లే క్రమంలో కొడంగల్ చౌరస్తా దగ్గర పూజ హార్డ్వేర్ ముందు అతని వాహనానికి కుక్కలు అడ్డం రావడంతో వాటిని తప్పించబోయి అదుపు తప్పి డివైడర్ ను ఢీకొని కింద పడడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పేట రమేష్ తల్లి సుగుణమ్మ సంఘటనానికి చేరుకొని తీవ్రగాలైన రమేష్ ను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే అతడు మరణించాడని డాక్టర్లు చెప్పారు. మృతుడు ప్యాట రమేష్ తల్లి సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

కిష్టమ్మ గుడి తండాలో బతుకమ్మ సంబరాలు

పరిగి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):
పరిగి మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు కిష్టమ్మ గుడి తండాలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు

ఆటపాటలతో నృత్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. తీరొక్క రంగురంగుల పూలతో మహిళలు బతుకమ్మను అలంకరించి పుజలు చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు నిలువుటద్దం బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు

–డ్రైవర్ పై కేసు నమోదు

తాండూర్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి:
వికారాబాద్ జిల్లా తాండూరు మండలం నారాయణపూర్ గ్రామ సమీపంలోని నదిలో నుంచి ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను కరణ్ కోట్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 34డి 9905 గల ఇసుక ట్రాక్టర్ కు ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతులు పత్రాలు లేకపోవడంతో అట్టి ట్రాక్టర్లు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అలాగే ఏ విధమైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చోరీకి గురైన మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు

కొడంగల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్:
చోరికి గురైన సెల్ ఫోన్ ను సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి దుండగుల చేతి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని బాధితులకు

అందించినట్లు ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ హస్నాబాద్ గ్రామానికి చెందిన రాజేందర్. ప్యాలమది గ్రామానికి చెందిన మల్లేష్ లు తమ సెల్ ఫోన్ చోరీ జరిగిందని కోడంగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సెల్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ వెబ్సైట్ నందు ఐఎంఐ నెంబరు, మిగతా వివరాలు నమోదు చేసి రిజిస్టర్ అయినా ఒక ఐడి ద్వారా మొబైల్ ను ట్రాక్ చేయడంతో చోరీకి గురైన సెల్ ఫోన్ ను పట్టుకున్నామన్నారు, ఆదివారం ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా బాధితులకు అందించామన్నారు, సెల్ ఫోన్ పడిపోయిన, చోరీకి గురైన వివరాలను తప్పనిసరిగా సీఐఆర్ వెబ్ సైట్ లో నమోదు చేసి పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు, ఈ వెబ్సైట్ ద్వారా తిరిగి ఫోన్ ను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాల్‌కి అభినందనలు..

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :
చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా గోపాల్ ముదిరాజ్ గారికి శుభాకాంక్షలు తెలియజేసినారు

గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నిక చేసినందుకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కే జగదీశ్వర్ యాదవ్ మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని చ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కి ఎల్లవేళలా నాకర్తవ్యాన్ని నిర్వర్తిస్తాను అసోసియేషన్ కి మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తాను అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎలెక్టెడ్ బాడీ ప్రెసిడెంట్ ఎం రవి కుమార్ బి సుధాకర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ ఈ రాజు ట్రెజరర్ గా ఎం మహేందర్ రెడ్డి సిఐ జే చంద్రమోహన్ గౌడ్ జాయింట్ సెక్రెటరీ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యమ్మ భాష పల్లెల శ్రీనివాసరెడ్డి మొదలగువారు నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసినారు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ

వీణవంక అక్టోబర్ 06:(ప్రజా జోతి)
వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో గొట్టే పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా వీణవంక ఎస్సై తోట తిరుపతి హాజరై ప్రారంభించి,అక్కడున్న యువత,క్రీడాకారులు అందరితో దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శరీర దారుఢ్యాన్ని పెంచుకోవాలని, డ్రగ్స్ నుండి గాంజాయ్

నుండి దూరంగా ఉండాలని,గ్రామాలలో డ్రగ్స్ గాని వినియోగిస్తున్నారని తెలిస్తే,పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని,యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,చెడు వ్యసనాలకు బానిసై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కేసులు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించబడతారని,అదేవిధంగా తెలంగాణలో రానున్న సద్దుల బతుకమ్మ వేడుకలో కానీ దసరా రోజు గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళల పట్ల,సీనియర్ సిటిజన్స్ పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని సద్దుల బతుకమ్మ దసరా పండుగలను శాంతియుతంగా, ఆనందోచాలతో జరుపుకోవాలని వీటన్నింటికీ యువత మరియు గ్రామస్తులు ఒకరినొకరు సహకరించుకుంటూ మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు.

చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

జమ్మికుంట, అక్టోబర్6(ప్రజా జ్యోతి): చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం సంఘటన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బతుకమ్మ కుంట సమీపంలో వెళుతుండగా గుర్తు తెలియని మృతదేహం నీటిలో తేలియాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీసి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహం ఆనవాళ్లను చూస్తుంటే, రెండు, మూడు రోజుల క్రితమే చెరువులో పడి మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. కాగా గుర్తు తెలియని మృతదేహం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా, ఎవరైనా హత్య చేసి చెరువులో పడవేశారా అనే చర్చ కొనసాగుతోంది. కాగా మృతిని వయస్సు 35-45 మధ్య ఉంటుందని, చామన చాయ రంగులో ఉందని, కుడి చేతికి స్టీల్ కడెం, బ్లూ కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 8712670778 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈత చెట్టు నుండి పడిన గీత కార్మికుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి): బుగ్గారం మండలం మద్దూనూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముంజాల మనోహర్ గౌడ్ (56) అక్టోబర్ 4 సాయంత్రం 4 గంటల

సమయంలో మోఖుతాడు అదుపు తప్పడంతో జారీ క్రింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే జగిత్యాలలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. మనోహర్ గౌడ్ కుడి భుజం నరం దెబ్బ తినడంతో శనివారం రోజున ఆపరేషన్ అయింది. గీత కార్మికుడు శాశ్వతంగా ఈత తాటి చెట్లను ఎక్కడం కోల్పోవడంతో కుటుంబం రోడ్డుమీద పడే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్, మనోహర్ గౌడ్ ను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం ఇస్తూ గౌడ వృత్తిని ఆయన శాశ్వతంగా కోల్పోవడంతో ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని 10 లక్షల ఏక్స్ గ్రేషియా పెంచాలని ప్రభుత్వానికి సూచించారు. అయన వెంట జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యుడు సల్లూరి రాజు గౌడ్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

జమ్మికుంట, అక్టోబర్6(ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పల్లె కనకమ్మ - మొగులయ్య గౌడ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించినట్లు పల్లె రవికుమార్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ తెలిపారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలోని మాణిక్యాల అని, దేశంలో అత్యధిక ప్రాధాన్యత గల క్రీడలలో ఉన్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారేనని పేర్కొన్నారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. క్రీడలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్ 12000 రూపాయలను, ద్వితీయ బహుమతి 8000 రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కడవేరుగు సంపత్, గిరవేన రాజయ్య యాదవ్, గిరవేన గణేష్, తాటిగంటి వీరస్వామి, తాటిగంటి ఐలయ్య, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు..

నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యం

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి
యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా.
జమ్మికుంట లో పట్టభద్రులకు అవగాహన సదస్సు
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

జమ్మికుంట,అక్టోబర్6(ప్రజా జ్యోతి): కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాలలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్

విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఓటు అవగాహన సదస్సు లో భాగంగా ఆదివారం జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో గుజ్జ తిరుపతిరావు ఆధ్వర్యంలో పట్టభద్రుల కు నిర్వహించిన సమావేశానికి ముఖ్యాతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరైయ్యారు..ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2021 లోపు డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు అందరూ ముందుగా ఓటర్ నమోదు చేసుకోవాలని, అలాగే గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో కృషి చేస్తున్న నాకు మీరంతా సపోర్ట్ చేయాలని, నన్ను గెలిపించినట్లయితే నిరుద్యోగుల ఉద్యోగ కల్పనలో భాగంగా ఉచిత కోచింగ్ సెంటర్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని, ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కోసం సెంట్రల్ లైబ్రరీలు ఏర్పాటు చేసి దానిలో ఈ లైబ్రరీ సౌకర్యం కూడా కల్పించి నిరుద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు..ప్రశ్నించే గొంతుకతో పాటు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చూపే మార్గదర్శకుడిని అవుతానని, రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సేవా

దృక్పథంతో ముఖ్యంగా విద్యావంతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు ,డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలను పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, మహమ్మద్ అంకూస్, వరాల శ్రీనివాస్,నర్సింగరావు,రహమాన్, కొండ విజయ్, పల్లె రాంరెడ్డి, శ్రీనివాస్,తిరుపతి, రాజశేఖర్, పక్రోద్దీన్, నహీం పాషా,సురేష్,అనిల్, రాజు,స్వర్ణలత, జ్యోతి రాణి,పద్మ లతో పాటు జమ్మికుంట పరిసర ప్రాంత పట్టభద్రులు సుమారు 200మంది పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి

సుల్తానాబాద్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)
సిఎంఆర్ ధాన్యం దిగుమతి విషయములో మిల్లర్ల సమస్య

పరిష్కారానికి చొరవ చూపాలని సుల్తానాబాద్ రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయా రైస్ మిల్లుల యజమానులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ మిల్లర్ల అధ్యక్షుడు మాట్లాడుతూ.. సన్నరక ధాన్యం 67% అవుటన్ రానందున టెస్ట్ మిల్లింగ్ చేసి ఫైనల్ ఓ టి ఆర్ చేయాలని, సన్నధాన్యం రా రైస్ చేయుటకు 17 ఎంసి ధాన్యం సేకరిస్తే నిలువ ఉండక చెడు వాసన వస్తుందని కావున 14% ఎం సి ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయాలని, పాత బార్ధన్ ఎక్కువ డ్యామేజీ ఉండడం వలన తొమ్మిది రూపాయలకే మిల్లర్లకు ఇవ్వాలని లేదా వాపస్ తీసుకోవాలని లేనియెడల బియ్యం పురుగు వచ్చి పాసింగ్ కు ఇబ్బంది అవుతుందని, ప్రస్తుత పరిస్థితులలో మిల్లర్ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని దీంతో బ్యాంకులు బ్యాంకు గ్యారంటీ ఇవ్వరని దీంతో చేసేదేం లేక ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇచ్చే పరిస్థితిలో మిల్లర్లు లేరని అన్నారు. మిల్లులకు వచ్చే దాన్యం తప్పనిసరి పంపించాలని, ఏసీకే పాస్ అయిన తర్వాత బి ఆర్ ఐ చేసినచో మిల్లర్లకు సంబంధం ఉండకూడదని అలాగే రైస్ మిల్లుల అనేక సమస్యలు వివరించినట్లు ఆయన తెలిపారు

టపాసులు షాపులకు అనుమతి తప్పనిసరి

- అనుమతి లేకుండా విక్రయాలు చేసే యజమానులపై కఠిన చర్యలు తప్పవు
- కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్

కోరుట్ల అక్టోబర్ 06 ప్రజాజ్యోతి
అనుమతి లేకుండా టపాసుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల ఎమ్మార్వో ఇట్యాల కిషన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దసరా దీపావళి వేడుకలలో టపాసుల దుకాణాలు నడుపుటకు అన్ని శాఖల నుండి అనుమతులు తీసుకొని తగిన చర్యలు పాటిస్తూ టపాసులను విక్రయించాలని పేర్కొన్నారు. అలాగే అనుమతులు లేకుండా యజమానులు టపాసుల దుకాణాలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టపాసులను అమ్మే యజమానులు వివిధ ప్రభుత్వ శాఖల నుండి నిరభ్యంతర పత్రాలను పొందిన తరువాతే దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు స్వీకరణ తరువాత ఆ ప్రాంతాల్లోని భద్రతా చర్యలు పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మున్సిపల్ ఫైర్ పోలీస్ రెవెన్యూ సంబంధిత అధికారుల నుండి తగు ప్రమాణాల ప్రకారం అనుమతిని పొంది నిర్దేశించిన ప్రదేశాల్లోనే టపాసులు అమ్మాలని అనుమతులు లేని వ్యక్తులు పేలుడు పదార్థాలను నిలువ ఉంచడం కానీ అమ్మడం గాని నేరమని అలా చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు పాటించాలని సూచించారు.

ఏకశిలా పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

22 ఏళ్ల తరువాత కలుసుకున్న విద్యార్థులు

జమ్మికుంట, అక్టోబర్6(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఏకశీల పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్టణంలో ని వినాయక గార్డెన్ లో, 2004 -2005 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సాయి అంజనా ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా 22 సంవత్సరాల క్రితం విద్యాబుద్ధులు నేర్పిన గురువులని ఆహ్వానించి, విద్యార్థులు ఆత్మీయాంగ పలకరించుకుని వారు చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. నాడు గురువులు చెప్పిన విద్యను అభ్యసించి నేడు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో స్థిరపడి తమ కుటుంబాలను పోషిస్తూ సంతోషంగా జీవిస్తున్నామంటే గురువులు నేర్పిన విద్య అని గుర్తు చేసుకున్నారు.. ఈ సందర్భంగా పాఠశాల గురువులకు సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజేందర్ రెడ్డి,ఏకశిలా ప్రిన్సిపాల్ సమ్మయ్య, ఉపాధ్యాయులు శేషాచారి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, మాధవి, శోభారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం నెలకు 4500 రూ ఇచ్చి ఆదుకోవాలి

సుల్తానాబాద్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు నెలకు 4500 అందించి ఆదుకోవాలని వేల్పుల కుమార్ స్వామి ప్రభుత్వాన్ని కోరారు.సీఐటీయూ అనుబంధ పబ్లిక్ %ఉ% ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోనికాట్నపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం పొన్నాల ఉపేందర్, అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నూతన కమిటీ నీ అనుకున్నారు. అధ్యక్షులుగా పొన్నాల ఉపేందర్, కార్యదర్శిగా బుర్ర చిరంజీవి, కోశాధికారిగా పొన్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నంపెల్లి శ్రీను,రాపాక లింగయ్య,సహాయ కార్యదర్శులుగా పొన్నాల కొమురయ్య, బుర్ర శ్రీకాంత్, లతో పాటు11 మందితో నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రవాణా రంగ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. . అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారని అన్నారు. దీన్ని ఫెడరేషన్ స్వాగతిస్తుందని అన్నారు. అదేసందర్భంలో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికే అనేక మంది ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి, ఫైనాన్సర్ల వద్ద తెచ్చిన అప్పులు తీర్చలేక, కుటుంబాలను పోషించుకునే స్తోమత లేక ఆత్మహత్యలు చేసుకున్నారనీ అన్నారు.
దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. వెంటనే ఆటో డ్రైవర్లను ఆర్థికంగా నెలకు 4500 రూపాయలు జీవన బృతి కల్పించి వారిని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు రాకేష్,వెంకటేష్,శ్రావణ, శివ,గణేష్, ప్రశాంత్, లింగయ్య, అనిల్,ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల నరేష్ మాదిగ

సుల్తానాబాద్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)
ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు సానుకూలంగా తీర్పు వెలబడి దాదాపు రెండు నెలలు దాటిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకపోవడం లేదని పెద్దపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్

నాయకులు అంబాల నరేష్ మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 9న పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు అనుబంధ సంఘాలు మాదిగ సంఘం నాయకులు విద్యావంతులు తోపాటు సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అర్నకొండ సంపత్ అర్నకొండ ప్రసాద్ శంకర్ స్వామి పవన్ ప్రేమ్ హరీష్ మహేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు

ఛత్రపతి శివాజి యూత్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో:
కరీంనగర్ జ్యోతీనగర్ లో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు గడమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ఎల్సి

టి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ కళ్యాణానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ దంపతులు మంకమ్మతోట హనుమను దేవాలయం నుండి ఊరేగింపుగ వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లొ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి భక్తిని చాటుకుంటూ కళ్యాణం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల బాబ్జి , వాయిల రాజ్ కుమార్ , సాయి,విష్ణు,దుర్గామాత భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

కర్షక రత్న అవార్డ్ అందుకున్న యాదగిరి శ్రీనివాస్

రామగిరి, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి) :
బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డు కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ కు అందజేశారు. తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ దక్షిణ భారతదేశ ఎనిమిదవ సాహిత్య సమ్మేళనం లో అందజేశారు. తాను నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ, భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేస్తున్న వ్యవసాయం చాలా గొప్పదని అకాడమీ వారు ప్రశంసించారు. వ్యవసాయం శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తూ ఉన్నత చదువులకు కొరకు దీర్ఘకాలిక సెలవులో ఉన్నప్పటికీ సహజ వ్యవసాయంలో ఈయన కృషి అభినందనీయమని వ్యవసాయంలో ముఖ్యమైన భూమిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడమే కాక ప్రస్తుత తరానికి మంచి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఉండాలని.. పురుగు మందులు విష రసాయనాలు వాడకంలో నియంత్రణ పాటించాలని ప్రకృతి కాపాడితేనే అది మనలను కాపాడుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు.

సంతాప సభ నిర్వహిస్తున్న సిపిఎం

చంద్రుగొండ ,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి: సీతారాం ఏచూరి సంతాప సభను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారాం ఏచూరి మరణం దేశ వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని నాయకులు అన్నారు. మాజీ సర్పంచ్ సీత

అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ లో మహాసభ పతాకావిష్కరణ చేశారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో ఆకలి దారిద్యం పేదరికం ప్రబలుతుంటే అంబానీ ఆదాని లకు కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వాలు చేస్తున్నయని విమర్శించారు. అనంతరం సమస్యలతో కూడిన తీర్మానాలను రూపొందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇతి స్థలం ఇల్లు నిర్మించి ఇవ్వాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, పొట్టేటి శ్రీనివాసరెడ్డి ,కాకా హనుమంతరావు, కాకా వీరస్వామి ,తూరుపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు సీడ్స్ డి. జే -9, బిజీ -XX ప్రతి విత్తనాలతో అధిక దిగుబడులు...!

టేకులపల్లి, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండలంలోని పాతతండా గ్రామంలో భూక్య బాలు పత్తి చేనులో రైతు క్షేత్ర స్థాయి ప్రదర్శనను కంపెనీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారి ఎన్. యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ

సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ఈరకం అధిక వర్షాభావ పరిస్థితుల్లో,పచ్చ దోమ,తెల్లదోమ తట్టుకుంటుందిఅని ఆయన రైతులకు తెలిపారు.ఈరకం కాయ సైజు లావుగా,దగ్గర, దగ్గరగా అధిక కాపు కాస్తుందని ఆయన తెలిపారు. పత్తి తీయడానికి సులభంగా వుంటుంది అని అన్నారు. డి. జే -9 రకం తొందరగా కాపు రావడం వలన గులాబీ రంగు పురుగు ఆశించే దానికంటే ముందుగానే రైతు చేతికి పంట అందుతుంది అని అన్నారు. ఈ పంట తొందరగా రావడం వలన రైతు రెండో పంట వేసుకున్నటకు అనుకూలంగా ఉంటుందని రైతులకు తెలిపారు. ఈపత్తి ని వీక్షించిన 250 మంది రైతులు చాలా బాగుందని హర్షం వ్యక్తం చేశారు. డి జే -9 నిలువుగా పెరిగి 70- 80 కాయలు కాస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ కూచిపూడి నాగేశ్వరరావు, మాకే మోహన్ రావు, సాయికిరణ్, కంపెనీ సిబ్బంది సుమన్ పాల్గొన్నారు.

ఐదో రోజు ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

టేకులపల్లి, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి : మండల కేంద్రంలోని కోదండరామాలయ ప్రాంగణం నందు ఐదవ రోజు అట్ల బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకునే ఆడబిడ్డలు ఒక్కో రోజు ఒక్కో రకమైన ప్రసాదాన్ని తయారు

చేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. పసుపు, కుంకుమలతో సౌభాగ్యవతులుగా జీవించాలని కోరుకుంటారు. తమ ఇల్లు పాడి పంటలతో వర్ధిల్లాలని గౌరమ్మను వేడుకుంటారు. బతుకమ్మ పండుగ ఐదవ రోజు అట్ల బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు వాయనంగా పిండితో తయారు చేసిన అట్లను ఇచ్చి పుచ్చుకునే ఆచారం ఆనవాయితీగా వస్తున్నది.బతుకమ్మ..బతుకు అమ్మా అని ఆడబిడ్డలను దీవించే పండుగ. తెలంగాణ సాంస్కృతిక వైభవాల పండుగ బతుకమ్మ. ఈ బతుకమ్మ పండుగ వెనుక ఎన్ని కథలు ఉన్నా ఈ పండుగలో ప్రధానమైన పాత్రను వహించేవి పూలే. పువ్వుల సంబురాల పండుగలో అప్పుడే నాలుగు రోజులు పూర్తయ్యాయి. ఈరోజు ఐదో రోజు. తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పేర్లతో పూజించే బతుకమ్మ పండుగలో ఐదో రోజు అట్ల బతుకమ్మ పండుగ మానవ జీవితానికి ప్రకృతితో పెనవేసుకున్న బంధమైన ఈ బతుకమ్మ పండుగలో ఎన్నో రకాల పూలు మమేకమైపోతాయి. వాటి వాటి పుట్టుకను సార్థకం చేసుకుంటాయి. ప్రతీ సంవత్సరం తెలంగాణలో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర వ్యాప్తంగానేకాదు ప్రపంచంలో ఎక్కడ తెలంగాణ ఆడబిడ్డలు ఉన్నా ఈ పండుగను జరుపుకోకుండా ఉండలేరు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ అంతాగా పెనవేసుకుపోయింది. ప్రకృతి పండుగ.. ఆడబిడ్డల బతుకమ్మగా జరుపుకునే ఈ పండుగలో ఐదో రోజు అట్ల బతుకమ్మగా జరుపుకుంటారు.

దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి

ములకలపల్లి, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి:

మండలం పరిధిలోని అన్నారం గ్రామంలో సోమవారం జరిగిన పొడియం నారాయణ దశదినకర్మలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని, చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కోడు మాజీ ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, మీడియం బుల్లిబ్బాయి, కొంద్రు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు వెంటనే అమలు చేయకపోతే ఓసి పనులు అడ్డుకుంటాం.

జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్
హైకోర్టు తీర్పును హర్షిస్తూ నిర్వాసితుల భారీ ప్రదర్శన, విజయోత్సవ సభ.

టేకులపల్లి, అక్టోబర్06, ప్రజాజ్యోతి : కోయగూడెం ఓసి- 2 నిర్వాసితులకు హైకోర్టు తీర్పు ప్రకారం భూమి నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును హర్షిస్తూ ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వాసితులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఏ ప్రాజెక్టు వల్లనైనా సాగు భూములు కోల్పోయిన గిరిజనులకు భూమికి బదులు భూమి, భూమి నష్టపరిహారం, ఉపాధి కల్పించాలని ఉన్నప్పటికీ నిర్వాసితులకు ఒక్క పైసా నష్టపరిహారం, పునరావాసం చెల్లించలేదు అని ఆరోపించారు. దీంతో వ్యవసాయ కార్మిక సంఘం, నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా హైకోర్టులో న్యాయపోరాటం చేశామని , హైకోర్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని తీర్పు ఇవ్వడాన్ని ఆయన

హర్షం వ్యక్తం చేశారు. బేతంపూడి పిఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ఈ సభలో పాల్గొని మాట్లాడుతూ నిర్వాసితులకు న్యాయం చేయాలని, హైకోర్టు తీర్పు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య , ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి క్రిష్ణ లు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ లు హైకోర్టు తీర్పు అమలు జరిపి నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులను కాలరాస్తూ జరుగుతున్న మైనింగ్ జరుగుతుందని అన్నారు.గత పదహారు సంవత్సరాలుగా నిర్వాసితులు చేసిన పోరాటంలో న్యాయం ఉన్నందున హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.వెంకట్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, జాతీయ ప్రధాన కార్యదర్శి మచ్చవెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కినేని సురేందర్ పిఏసిఎస్ బేతంపూడి చైర్మన్ ,అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు ,దుగ్గి క్రిష్ణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడుభూక్యా రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు,కడుదుల వీరన్న,పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, భూక్యా రవి,వస్రం నిర్వాసితులు పాల్గొన్నారు.

పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించండి

- కార్పొరేషన్ పేరుతో నాటకాలు ఆపండి - కుంటుపడిన పాల్వంచ అభివృద్ధి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

పాల్వంచ, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి : కొత్తగూడెం, పాల్వంచను జంట నగరాలుగా చేస్తామంటున్నారు. కానీ ఎవరి కోసం జంట నగరాలుగా చేస్తారు..మీ మాటలు ఎలా ఉన్నాయంటే అమ్మకు గాజులు కొని ఇవ్వనివాడు పిన్నమ్మకు పట్టుచీర కొనిస్తా అన్నట్టు ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. ఆదివారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాల్వంచలో మున్సిపల్ ఎన్నికలు జరపకుండా..కార్పొరేషన్ చేస్తామనడం హాస్యాస్పదం..చిత్తశుద్ధి ఉంటే పాల్వంచ మున్సిపాలిటీ కి యుద్ధప్రాతిపదికన ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోండి..ప్రతీ నాయకుడు ఎన్నికల్లో పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ, వాగ్దానం చేయడం తీరా గెలిచాక ఆ విధంగా ఆలోచన చేయకపోవడం పరిపాటిగా మారిపోయిందని విమర్శించారు. గ్రేట్ 2 మున్సిపాలిటీగా ఏర్పడి

ఇన్ని సంవత్సరాలు అవుతున్నా, కోట్ల రూపాయల ఆదాయం సమకూరుస్తున్నా కానీ ప్రజల ఆరోగ్యాలకు ప్రధానంగా కావలసిన డంపింగ్ యార్డ్ కోసం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. డంపింగ్ యార్డ్ కు వెళ్లే వాహనాలను స్థానికులు నిలిపివేయడం జరిగిన ఘటనలు కూడా ఉన్నాయని ఎన్ని అడ్డంకులు వచ్చినా చెత్తను తరలిస్తున్నారు. కానీ వాళ్లకు జీతాలు అందడం లేదన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరులో స్వచ్ఛభారత్ డ్రైవర్లు, హెల్పర్లకు జీతాలు ఇస్తున్నారు కానీ పేదల పక్షాన పోరాడుతామనే నాయకులు పాల్వంచలో మాత్రం జీతాలు ఇప్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. లక్షల రూపాయల నిధులను వెచ్చించి రోడ్లను వేస్తున్నారు కానీ డ్రైనేజ్ మరుస్తున్నారని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ వెంకటేష్, టంగు శ్రీను, బత్తుల వాసు, పసుపులేటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందుపై అధికారులకు కనికరమెందుకో..?

-రెస్టారెంట్స్, హోటల్ లలో తనిఖీలు ఎక్కడ..!
-నాణ్యత ప్రమాణాలపై పట్టింపు లేదా..?
-కానరాని ఫుడ్ సేఫ్టీ అధికారులు
-కమర్షియల్ సిలిండర్ల వినియోగం శూన్యం..!
-డోమెస్టిక్ సిలిండర్లతోనే నిర్వహణ..!
-అధికారులకు ఇల్లందు కనిపించడం లేదా..?
-విచ్చలవిడిగా గ్యాస్ సిలిండర్ల వినియోగం
-గ్యాస్ సిలిండర్లు ఎక్కడ నుండి సరఫరా అవుతున్నాయో...!
-ఏమైనా లోపాయికారి ఒప్పందమే కారణమా..?
-ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ..

పెట్టేవాడు మనవాడైతే ఏ మూలకు కూర్చున్న కడుపు నిండా పెడతాననే నాడుడి మాట ఫుడ్ సేఫ్టీ, పౌర సరఫరాల శాఖ అధికారుల తీరుకు అద్దం పడుతుందనేది స్పష్టమవుతుంది. గత కొన్ని నెలల హైదరాబాదులో పలు రెస్టారెంట్స్, హోటల్స్ పై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక దాడులు చేయడంతో ఎన్నో విషయాలు వెలుగులోకి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని సుమారుగా అన్ని జిల్లాల్లోని రెస్టారెంట్స్, హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించడం జరిగింది.

ఇల్లందు, అక్టోబర్ 6, ప్రజాజ్యోతి:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో సైతం తనిఖీలు చేపట్టారు. కానీ సంబంధిత అధికారులకు ఇల్లందుపై ఎందుకంత ప్రేమో అర్థం కానీ పరిస్థితి. ఇప్పటివరకు ఇల్లందులోని రెస్టారెంట్స్, హోటల్స్ పై నామామాత్రంగా తనిఖీలు చేసిన దాఖలాలు లేవనేది వాస్తవం. మరి ముఖ్యంగా రెస్టారెంట్స్, హోటల్ లలో సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పిన దాఖలాలు లేవని ఇల్లందులో జోరుగా ప్రచారం జరుగుతుంది. అసలు రెస్టారెంట్స్, హోటల్ లలో నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతున్నారా అనేది కూడా పరిశీలించకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్స్, హోటల్ లలో ఎలాంటి వస్తువులు వాడాలో.. ఏవి వాడకూడదో తనిఖీలు చేపట్టి సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేయాల్సిన వారే కరువయ్యారనే విమర్శలు ఉన్నాయి. ఇంత వరకు బాగానే ఉన్న అసలు రెస్టారెంట్స్, హోటల్స్ లలో

డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ కేవలం కమర్షియల్ సిలిండర్లతోనే కొనసాగించడం గమనార్హం. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నప్పటికీ ఆ శాఖ అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇల్లందులోని రెస్టారెంట్స్, హోటల్స్ కు రోజుకు సుమారుగా 100 కమర్షియల్ సిలిండర్లు వాడుతున్నట్లు సమాచారం. అసలు గ్యాస్ ఏజెన్సీ ల నుంచి రోజుకు వందల సంఖ్యలో గ్యాస్ సిలిండర్లు దొడ్డిదారిలో రవాణా చేస్తున్నారా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా గ్యాస్ ఏజెన్సీలకు ఎంతమంది వినియోగదారులు ఉంటే అన్ని సిలిండర్లను మాత్రమే సరఫరా చేయడం జరుగుతుంది. కానీ చాలా వరకు ఒక్కో వినియోగదారుడు నెలకు ఒక్క సిలిండర్ వాడకపోవడం వల్ల ఏజెన్సీల నిర్వాహకులు వాటిని రెస్టారెంట్స్, హోటల్ లకు మళ్లీస్తున్నట్లు తెలుస్తుంది. రెస్టారెంట్స్, హోటల్ లలో సిలిండర్ల వినియోగంపై అధికారులు దృష్టి సారించకపోవడం వల్ల ఏమైనా లోపాయికారి ఒప్పందం జరిగిందా అనే ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత ఫుడ్ సేఫ్టీ, పౌర సరఫరాల శాఖ అధికారులు రెస్టారెంట్స్, హోటల్ లలో ఆకస్మిక దాడులు చేయాలని లేని యెడల ఆ శాఖపై వస్తున్న ఆరోపణలు నిజమయ్యే అవకాశం లేకపోలేదు.

ప్రకృతిశక్తికి ప్రతీక లలితాదేవి

ఈ అమ్మను సేవిస్తే సర్వ సౌభాగ్యాలు సిద్ధిస్తాయి.. అర్చకులు పుండరీకాక్ష, లలిత త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

అశ్వారావుపేట,అక్టోబర్ 06, ప్రజాజ్యోతి: లలితా దేవి ప్రకృతి శక్తికి ప్రతి కానీ నవరాత్రులలో అమ్మను ఈ రూపంలో సేవిస్తే సర్వ సౌభాగ్యాలు సిద్ధిస్తాయని అర్చకులు పుండరీకాక్ష అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుర్గాదేవి శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం, శ్రీ కన్యకా పరమేశ్వరి

ఆలయం, శ్రీ కోదండ రామాలయం, గుర్రాల చెరువు గ్రామ శివారులోని స్వయంభుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, డ్రైవర్స్ కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ తల్లి, ఆలయాలతో సహా పలు ఆలయాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కనకదుర్గమ్మ తల్లిని నవరాత్రులలో లలిత త్రిపరసుందరి దేవిగా సేవిస్తే భక్తులకు అత్యున్నత స్థితులు లభిస్తుందని ఈ అమ్మ నెలవంకైనా కిరీటం ధరించి దర్శనమిస్తుందని సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు పుండరీకాక్ష అన్నారు. లలిత త్రిపుర సుందరి అమ్మవారు పై రెండు చేతులలో పాశం అంకుశం కింది చేతులలో చరకబిందు అలాగే ఐదు పువ్వుల బాణాలు ధరిస్తారని మన చుట్టూ ఉండే పంచ భౌతిక శక్తి లలిత అని పంచభూతాలన్ని ఒక దానిలో ఒకటి ఇమిడి ఉంటాయని అమ్మవారి శక్తిని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు శ్రీ షిర్డీ సాయిసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ములకలపల్లి, అక్టోబర్ 06, ప్రజాజ్యోతి: మండలంలో ఇటివల మరణించిన వారి కుటుంబసభ్యులను సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. ముందుగా సీతారాంపురం పంచాయతీ అన్నారంగ్రామంలో జరిగిన పోడియం నారాయణ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మొగరాలగుప్ప గ్రామానికి చెందిన గడ్డం వీరమ్మ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, కీసరి వెంకటేశ్వర్లు, గడ్డం నతానిల్, గడ్డం భవాని, గంగవరపు సుధాకర్, తాటి రవి, భూక్యా ధర్మ, బొర్రా సుధాకర్, దుబ్బ రామకృష్ణ, కోర్స దుర్గారావు, సడియం శ్రీను, సోడే శ్రీను, కుదప శివయ్య, పోడియం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

సరైన వైద్య సలహాతో నరాలవ్యాధి నొప్పి నివారణ సాధ్యం

- మసాజ్ థెరపీ, పిజియోథెరపీ వంటి చికిత్సలు అవసరం
- నొప్పికి చికిత్సలో మూల కారణాన్ని పరిష్కరించడం చాలా కీలకం
- డాక్టర్ కోమల్ బోహరా

జూబ్లీహిల్స్,అక్టోబర్6(ప్రజాజ్యోతి) : న్యూరోపతిక్ నొప్పికి చికిత్సలో మూల కారణాన్ని పరిష్కరించడం చాలా కీలకమని డాక్టర్ కోమల్ బోహరా అన్నారు. సరైన వైద్య సలహాతో నరాలవ్యాధి నొప్పిని నిర్వహించవచ్చని, మసాజ్ థెరపీ, పిజియోథెరపీ వంటి చికిత్సలు న్యూరోపతిక్ నొప్పికి చికిత్స చేయడంలో సహాయపడతాయని, మీరు న్యూరోపతిక్ నొప్పితో ఎక్కువగా బాధపడుతుంటే, రోగ నిర్ధారణ, చికిత్స కోసం వైద్య నిపుణులను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోహ్రా న్యూరో క్లినిక్ జనరల్ ,న్యూరాలజిస్ట్ డాక్టర్ కోమల్ బోహరా మాట్లాడుతూ.. నాడీ వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం నుండి నరాలవ్యాధి నొప్పి పుడుతుందని, తీవ్రమైన గాయాలు, స్ట్రోకులు లేదా వెన్నుపాము దెబ్బతినడం వంటి సమస్యలు నరాలవ్యాధి నొప్పికి దారితీయవచ్చు అన్నారు. ఇది వ్యక్తి దినచర్యను గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. అందువల్ల, న్యూరోపతిక్ నొప్పి యొక్క రోగనిర్ధారణ చికిత్సను అర్థం చేసుకోవడం చాలా అవసరం అన్నారు. నరాలవ్యాధి నొప్పికి చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నదని, నరాలు దెబ్బతిన్నాయి లేదా సరిగా పనిచేయకపోవడం వల్ల ఒక వ్యక్తి జీవన నాణ్యతను బాగా తగ్గించవచ్చని తెలిపారు. నరాలవ్యాధి నొప్పికి చికిత్స చేయడానికి, నొప్పి ఎక్కడ సంభవిస్తుందో దాని స్వభావాన్ని వైద్యులు మొదట గుర్తిస్తారని, వారు త్రీ ఎల్ అప్రోచ్" అనే పద్ధతిని ఉపయోగిస్తారని, ఇందులో రోగి నొప్పి వర్ణనను "వినడం", భౌతిక సంకేతాలను "చూడడం" నొప్పి ప్రాంతాన్ని "గుర్తించడం" వంటివి ఉంటాయని బోహ్రా న్యూరో క్లినిక్ జనరల్ మరియు న్యూరాలజిస్ట్ కోమల్ బోహరా వివరించారు.

ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ ను ఆవిష్కరించిన పుల్లెల గోపీచంద్

- భారతదేశపు మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్ సెంటర్

హైదరాబాద్,అక్టోబర్6(ప్రజాజ్యోతి) :
భారతదేశపు మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అయిన ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ అధికారికంగా హైదరాబాద్‌లో

ప్రారంభించబడిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆదివారం ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఛాంపియన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేకమైన సదుపాయం, ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ నివారణ ఆరోగ్యం శక్తిని విశ్వసించే వారికి ఒక మార్గదర్శిగా నిలుస్తుందని, అథ్లెట్‌గా, పనితీరులో ఆరోగ్యం వెన్నెముక పోషించే కీలక పాత్రను నేను అర్థం చేసుకున్నా అన్నారు. ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ అనేది కేవలం క్లినిక్ మాత్రమే కాదని ఇది ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిచే ఉద్యమం అని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు వి చాముండేశ్వరనాథ్, జనరల్ సెక్రటరీ రామకృష్ణ లింగిరెడ్డి, ఫిన్‌లాండ్‌లోని నార్డిక్ హెల్త్‌లో శిక్షణ, విద్యా విభాగాధిపతి జోహన్నా పెంటి, హెల్తీ స్పైన్ చైర్మన్ డాక్టర్ కాసు ప్రసాద్ రెడ్డి, సహ వ్యవస్థాపకుడు డాక్టర్ సుకుమార్ సురా,సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రి కార్యక్రమంలో పాల్గొన్నారు.

హామీలు అమలు కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలి..!

- సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 06,(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దాని కోసం గ్రామ స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని గణేష్ నగర్, ప్రకాష్ నగర్, రవీంద్ర నగర్, శాఖల మహా సభలలో ఆయన పాల్గొని

మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దే దింపేందుకు ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేటర్ల కు దోచిపెడుతున్నాడని ఆరోపించారు.మతరాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల పట్ల ప్రజల ఆదరణ చూపుతున్నారని ఇటీవల శ్రీలంక ఎన్నికల్లో అది రుజువైందన్నారు. ప్రపంచ మానవాళికి కమ్యూనిస్టు సిద్ధాంతమే మార్గదర్శకమని చెప్పారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాల ని కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలకు సిద్ధం కావాల న్నారు. అంతకుముందు గత మూడు సంవత్సరాలుగా చేసిన ప్రజా ఉద్యమాలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించారు. అనంతరం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. గణేష్ నగర్ లింగయ్య, ప్రకాష్ నగర్ కార్యదర్శి గా నిరంజన్, రవీంద్ర నగర్ కార్యదర్శిగా కోటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, ఆయూబ్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు దేశిరం నాయక్,సాంబ నాయక్, ముడవత్ రాము, జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్టార్క్‌కు ఈసారి ఆర్థికంగా ఎదురుదెబ్బ తగిలేనా?

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను బీసీసీఐ ప్రకటించింది. ఆరుగురు ప్లేయర్లను ఓ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకునే వెసులుబాటు ఇచ్చింది. అయితే అందులో గరిష్ఠంగా అయిదుగురు క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ కల్పించింది. రిటెన్షన్ పాలసీ ప్రకారం నేరుగా నిర్ణయించిన ధరతో రిటైన్ చేసుకోవచ్చు లేదా ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా దక్కించుకోవచ్చు.



అక్టోబర్ 31వ తేదీలోపు తమ రిటెన్షన్ లిస్ట్‌ను అన్ని ఫ్రాంచైజీలు సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత మెగా వేలం తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ వెల్లడిస్తుంది. అయితే ఐపీఎల్ ఆక్షన్‌లో అత్యధిక పలికిన ఆటగాడిగా చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా ప్లేయర్ మిచెల్ స్టార్క్‌కు ఈసారి ఆర్థికంగా ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. దానికి రోహిత్ శర్మ ఓ కారణం కానున్నాడని తెలుస్తోంది. ఐపీఎల్-2024కు సంబంధించి జరిగిన మినీ వేలంలో స్టార్క్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ రూ.24. 75 కోట్లు రికార్డు మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కనీస ధర రూ.2 కోట్లతో వేలంలోకి వచ్చిన స్టార్క్ 12 రెట్లు అధికంగా డిమాండ్ పలికాడు. అయితే ఈసారి మాత్రం స్టార్క్ కనీసం రూ.20 కోట్లు కూడా దక్కేలా కనిపించట్లేదు.నిబంధనల ప్రకారం రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు చెల్లించాలి. ఈ నిర్ణీత ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఇచ్చే ఆలోచన ఫ్రాంచైజీలకు బీసీసీఐ వదిలేసింది. ఐపీఎల్-2024 విజేతగా కేకేఆర్ నిలవడంలో స్టార్క్ తన వంతు పాత్ర పోషించాడు. క్వాలిఫయిర్, ఫైనల్‌లో తన సత్తా ఏంటో నిరూపించాడు.ఈ నేపథ్యంలో స్టార్క్‌ను రిటైన్ చేసుకోవాలని కేకేఆర్ ఫ్రాంచైజీ తొలుత భావించింది. కానీ ఐపీఎల్ తర్వాత జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో స్టార్క్ బౌలింగ్‌లో రోహిత్ ఊచకోతకు దిగాడు. సిక్సర్లు, బౌండరీలతో హోరెత్తించి ఒకే ఓవర్‌లో రోహిత్ 29 పరుగులు పిండుకున్నాడు. టీ20ల్లో ఓ ఓవర్‌లో ఆస్ట్రేలియన్ ఇచ్చిన రెండో అత్యధిక పరుగులు ఇవే. రోహిత్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఇటీవల స్టార్క్ బౌలింగ్‌లో ఇంగ్లండ్ బౌలర్ లివింగ్‌స్టోన్ కూడా చెలరేగిపోయాడు. ఓ ఓవర్‌లో 28 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో వన్డేల్లో ఓ ఓ ఓవర్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన ఆస్ట్రేలియన్ బౌలర్‌గా స్టార్క్ కోరుకోని రికార్డు నమోదు చేసుకున్నాడు.ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ కావడంతో స్టార్క్ అంతకుముందు ప్రధాన బ్యాటర్లకు తెలియన సమాధానంగా మిగిలిపోయేవాడు. కానీ రోహిత్ విధ్వంసంతో అతని బౌలింగ్‌ను బ్యాటర్లు డీకోడ్ చేస్తున్నారు. దీంతో లిమిటెడ్ ఓవర్ల క్రికెట్‌లో స్టార్క్ పదును తగ్గిపోయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో కేకేఆర్ కూడా స్టార్క్‌పై భారీ మొత్తం కాకుండా సాధారణ రీతిలోనే వెచ్చించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

వేడుక ఏదైనా ఆరంభం మన సీఎంఆర్‌తోనే..

గంటగంటకు బహుమతిని గెలుచుకున్న దోసపాటి పావని

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజాజ్యోతి):
సూర్యాపేట పట్టణంలోని సీ ఎం ఆర్ షాపింగ్ మాల్ లో దసరా హంగామా పుట్టహోసంగా మొదలైంది.మొదటి వారం నుండి మొదలై పండగ వాతావరణ సందడిని సూర్యాపేట పట్టణంలో కనువిందుగా చూపిస్తున్న ఏకైక షాపింగ్ మాల్ మన సీఎంఆర్.ప్రతి గంటకు బహుమతులు ఇవ్వడంతో అందులో సాయంత్రం 7:30 నిమిషాలకు తీసిన డ్రాలో గిఫ్ట్ గెలుచుకున్న దోసపాటి పావని.ఈ సందర్భంగా గిఫ్ట్ గెలుచుకున్న సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ గంట గంటకు బహుమతులు మరియు వారం వారం బహుమతులు దసరా రోజు మొత్తం కలిపి బంపర్ డ్రా మారుతి సుజుకి కారును బహుమతిగా పెట్టడం హర్షిని ఏమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ మేనేజర్,సిబ్బంది,ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దోసపాటి అజయ్ కుమార్,పెదపోలు విజయలక్ష్మి,దోసపాటి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డులతో బహుళ ప్రయోజనం

రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు

అందుబాటులోకి వస్తే పలు సమస్యలకు చెక్

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. ఏకీకృత కార్డు ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్డు ద్వారా మేలు జరుగనుంది. రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే కార్డు ఉండాలన్న సంకల్పంతో ప్రక్రియను చేపట్టారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రజల వివరాలు నమోదు కానున్నాయి. ప్రధానంగా ఆరోగ్య, ఆర్థిక వివరాలు నమోదు చేస్తారు. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్‌కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం.కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్,

మహాలక్ష్మి పథకాల లబ్దిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్దిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్దిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్దిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్ని తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు. ఇది ఓ రకంగా బహుళ ప్రయోజనకారి కానుంది.

దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

ఇప్పటికే వరుస ఎన్‌కౌంటర్లలో 171 మంది హతం

ప్రత్యేక బలగాలతో గాలింపుతో ఉనికికి సవాల్

ఖమ్మం,అక్టోబర్6 : దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లతో భారీ మావోయిస్టులు హతమవుతున్నారు. మవోయిస్టులను ఏరివేసేందుకు పోలీసులు ప్రత్యేక వ్యూహాలను రచిస్తున్నారు. వారిని పూర్తిగా అంతమొందించేందుకు అడవుల్లో జల్లెడ పడుతున్నారు. గత కొద్ది రోజులుగా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి మావోయిస్టులను మట్టుబెడుతున్నారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు దంతెవాడ, నారాయణపూర్‌తో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 171 మంది మావోయిస్టులను హతమార్చాయని పోలీసు అధికారులు తెలిపారు. 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో మావోయిస్టులను అంతమొందించేందుకు ప్రభుత్వం కొత్త వ్యూహాన్ని రూపొందించింది. దీని కింద మరో 4 సీఆర్పీఎఫ్ బెటాలియన్లను బస్తర్‌లో మోహరిస్తున్నారు. బస్తర్‌లోని వివిధ జిల్లాల్లో సుమారు 4 వేల మంది సైనికులు నక్సల్ ఫ్రంట్‌లో మోహరిస్తారు. వీటిలో జార్ఖండ్ నుంచి 3, బీహార్ నుంచి 1 బెటాలియన్‌లను పంపుతున్నారు. తాజాగా శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో భారీగానే మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులపై భద్రతా బలగాలు శుక్రవారం భారీ ఆపరేషన్ నిర్వహించాయి. దంతేవాడ-నారాయణపూర్ జిల్లా సరిహద్దులో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు 40 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. ఇప్పటివరకు 30 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు భారీ సంఖ్యలో ఆటోమేటెడ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలోని అబుజ్మద్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-దంతెవాడ సరిహద్దులోని మాడ్ ప్రాంతంలో నక్సలైట్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నక్సలైట్లు పెద్ద ఎత్తున బీభత్సం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్న పక్కా సమాచారంతో పెద్ద ఎత్తున భద్రతా బలగాలు రంగంలోకి దిగారు. అయితే జవాన్లు రావడం చూసి నక్సలైట్లు కాల్పులు ప్రారంభించారు. సైనికులు కూడా ప్రతీకారం తీర్చుకున్నారు. భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో దాదాపు 30 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించినట్లు భద్రతా బలగాలు తెలిపాయి. నిన్న ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన ఎన్‌కౌంటర్లో 40 మంది హతమైనట్లు అంచా వేయగా, ఇంకా ఎక్కువ మందే హతమై ఉంటాయరని బలగాలు భావిస్తున్నాయి. ఎంత మంది నక్సలైట్లు హతమయ్యారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలం చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లో విచారణ కొనసాగుతోంది. నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేతలు హతమైనట్లు సమాచారం. ఈ కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి నంబల్ల కేశవరావు, మిలిటరీ కమిషన్ ఇనఛార్జ్ ఆశన్న కూడా ఉన్నట్లు సమాచారం. అయితే నంబల్ల కేశవరావు, ఆశన్న హతమయ్యారా లేక తప్పించుకున్నారా? అనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. వీరి ఆచూకీపై పోలీసులు ఇంకా స్పందించలేదు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967